అనుబంధము

REGISTERED No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA

Founder
K. NAGESWARA RAO

Editor
S. SAMBHUPRASAD

Vol. 27 } మద్రాసు 23-6-40 ఆదివారము MADRAS, SUNDAY JUNE 23, 1940 { No. 79

రొమేనియా నియంతలతో చేరుట

యుద్ధవిరామ పత్రముపై ఫ్రాంసు సంతకము

పరాసు—జర్మనీ యుద్ధవిరమణ ఒడంబడిక

పరాసు ప్రభుత్వం ఆమోదించినది

అయినా పోరాటం ఇంకా నిలవలేదు

ఇటలీతోకూడా ఒడంబడిక చేసుకోవాలి

ఆ విషయం తెలిసినతరువాత ఆరుగంటలకు పోరాటం నిలువబడును

న్యూయార్కు, జూను 23:—

పరాసుప్రభుత్వమువారు నిన్నసాయంత్రం 4 గం. 30 ని. లకు జర్మనీతో యుద్ధవిరమణపు ఒడంబడికపై సంతకము చేసిరని నేమనలు బ్రాడ్‌కాస్టింగు కంపెనీవార్త తెలుపుచున్నది.

కాని ఈ ఒడంబడిక, పరాసుప్రభుత్వంవారి దే విధంగా ఇటలీప్రభుత్వంతోగూడా మరియొక ఒడంబడికను కావించుకొనువరకు అమలులోనికి రాదని కొలంబియా బ్రాడ్‌కాస్టింగు కంపెనీవారు ప్రకటించుచున్నారు.

జర్మనీతో జరిగిన ఒడంబడికయందలి షరతులు ఏమీ ఇంకను తెలియలేదు.

ఇటలీతో సంధిషరతుల మాటలాడుటకు పరాసుప్రభుత్వ రాయబారులు ఇటలీకి ప్రయాణమైనట్లు. అని వైకంపెనీవారు ప్రకటించిరి.

లండనునం దింకను ధ్రువపరుపబడలేదు

లండను, జూను 23:—

పై వార్తలు లండనులో ఇంకను ధ్రువపరుపబడలేదు.

యుద్ధం ఎపుడు నిలుస్తుంది?

న్యూయార్కు, జూను 22:—

యుద్ధవిరమణపు ఒడంబడికపైన, పరాసు ప్రభుత్వం తరపున జనరలు హంట్జిగరుగారును, జర్మనీతరపున జనరలు వాన్‌కీటెలుగారును సంతకములు చేసిరి.

ఇటలీ - ఫ్రాంసులుగూడ యుద్ధవిరమణపు ఒడంబడికను గావించుకొనిరను వార్తను జర్మనీకి తెలిపిన తరువాత ఆరుగంటలకుగాని, సంగ్రాము విరమింపబడదు.

పరాసు రాయబారులు, విమానాలలో బయలుదేరి ఇటలీకి వెళ్లుచున్నారు. (యూటరు)

"సంతకములు జరిగినవి"

పరాసు వార్తాసంఘప్రకటన

బోర్డో, జూను 23:—

పరాసు-జర్మను యుద్ధ విరమణ ఒడంబడికపై సంధిపక్షములవారును నిన్న సాయంత్రము 6 గం. 50 ని. లకు కాంపిన్నీఅడవిలో సంతకములు చేసిరను వార్తను పరాసు హావాసు వార్తాసంఘము ధ్రువపరచుచున్నది.

అయినను పోరాటము మాత్రము ఇంకను విరమింపబడలేదనీ, ఒడంబడికషరతులు ఇపుడు వంటనే ప్రకటింపబడవనీగూడ హావాస్ వార్తాసంఘము తెలుపుచున్నది.

అంతకు ముందువార్తలు

మంత్రివర్గచర్చలు

బోర్డో, జూన్ 22:—

జర్మనులు సూచించిన యుద్ధవిరమణషరతులను-పరాసు మంత్రివర్గమువారు నేడుదయమును, మధ్యాహ్నము సమావేశమై చర్చించిరి. ఇంకా తిరిగి సమావేశమై చర్చింపవలసి యున్నదని తెలియుచున్నది.

జర్మనులతో రాయబారములు ముగిసిన పిదప పరాసు రాయబారులు ఇటాలియను ప్రభుత్వ ప్రతినిధులను కలసెదరు. ఇటాలియనులతో గూడ చర్చించిన పిమ్మటనే పరాసు ప్రభుత్వమువారు సమావేశమై ఏమి చేయవలసినదని నిశ్చయించుకొంటారు.

పరాసు అధికారు లీక్రింది ప్రకటనను గావించిరి జర్మను లాసగిన యుద్ధవిరమణయొడంబడిక షరతులను పరిశీలించుటకొరకు, లిబరన్ గారి అధ్యక్షతక్రింద పరాసు మంత్రివర్గం రాత్రి 1 గంటకు సమావేశమైనది. అప్పటినుండి మూడు గంటలవరకు చర్చించారు. తరువాత ఉదయం 8 గం॥ 30 ని॥లకు తిరిగి మంత్రివర్గం సమావేశమై చర్చిస్తున్నారు. అప్పటినుండికూడ,— అపుడపుడు కాంపిన్నీలోవున్న పరాసురాయబారులతో టెలిఫోనులో సంప్రదించుటకు తప్ప— మంత్రివర్గము నిరంతరాయంగా కూర్చొని చర్చించుచున్నది.

అమెరికాలో ఆశాభంగం

వాషింగ్టను, జూను 22:—

పరాసుప్రభుత్వం, జర్మనీతో యుద్ధవిరమణ ఒడంబడికను సంతకం చేసిందనువార్త ఇచటి ప్రజలకు చాలా ఆశాభంగం కలుగజేసినది.

పరాసుప్రభుత్వం ఫ్రాంసులో పోరాటమును వదలివేసి తమ బలపరాక్రమాలు పోయి అచ్చట నుండి పోరాటం సాగించుచుండునని ఇచటి ప్రజలు చివరవరకునుగూడ ఆశ పెట్టుకొనియుండిరి.

సంధికి పరాసు వలసదేశాల ప్రాతికూల్యం

లండను, జూన్ 22—

బ్రిటిషు ప్రభుత్వ ప్రచురణశాఖవారీ క్రింది విధముగ ప్రకటించుచున్నారు. ఫ్రాంసు, జర్మనీతో యుద్ధ విరమణ ఒడంబడికపై సంతకము చేసినదని నేటి సాయంత్రం జర్మను వార్తాసంఘములు అమెరికా వార్తాసంఘములు ప్రకటించుచున్నవి. కాని ఆ విషయం ఇంకను ధ్రువము కాలేదు. పరాసు ప్రభుత్వం వారు తాము మరికొన్ని షరతులను జర్మనులకు సూచించారని తెలియుచున్నది.

పై సంధిరాయబారము లిటులు సాగుచుండగా, పరాసు కాలనీలు యుద్ధముసాగింపవలెనని, తీవ్రముగ కోరుచున్నవనీ, జర్మనీకి లొంగుట తమకేమాత్రమును ఇష్టములేదనీ తెలుపుచు పరాసు సామ్రాజ్యదేశాలనుండి వేలకొలది తంతివార్తలు వచ్చిపడుచున్నవి. వేర్వేరు ప్రాంతాలలోని గవర్నరు - జనరలులు, సేనాధిపతులు, బ్రిటిషు సామ్రాజ్యానికి తాము బాసటయైనిలిచి, శత్రువుల నెదుర్కొనుటకు సిద్ధముగ నున్నామని తెలియజేయుచున్నారు. ఒక పరాసు కాలనీల గవర్నరు-జనరలు లొంగిపోవుటకు తా నేమాత్రం ఎప్పటికి ఒప్పుకొననీ, తెలిపాడు. మరికొన్ని పరాసు కాలనీలగవర్నరు-జనరలు కేంద్ర పరాసు ప్రభుత్వం జర్మనీకి లొంగిపోతే-తామే యుద్ధమును సాగించెదమనీ, అవసరమనుచో బ్రిటిషు ప్రభుత్వంవారి ఉత్తరువులక్రింద యుద్ధం చేస్తామనీ తెలియజేశారు.

షరతుల నందచేసినపుడు జర్మనులు జరిపిన నాటకం

కాంపిన్నీలో పరాసురాయబారులకు జర్మనులు యుద్ధవిరమణషరతుల నందజేసిన దృశ్యమును వర్ణిస్తూ జర్మనువార్తాసంఘము ఈక్రింది వివరములు తెలుపుచున్నది. 1918 లో మిత్రమండలివారు యేప్రదేశంలో, యేరైల్వేబండిలో జర్మనులకు యుద్ధవిరమణషరతులను అందజేశారో, సరిగా ఆప్రదేశమందే, ఆబండియందే నిన్న జర్మనులు పరాసుప్రతినిధులకు తమ యుద్ధవిరమణపు ఒడంబడిక షరతులను అందజేశారు. ఆరైలుబండిలో, హిట్లరు, గోరింగు మొదలగు నాజీనాయకులసమక్షములో కీటెలు నేవానితమ షరతులకు ఉపోద్ఘాతంగా చేర్చబడిన ప్రకటనను పరాసు రాయబారులకు చదివి వినిపించాడు. షరతులేమిటో మాత్రం ప్రకటించలేదు.

కాని, ఉపోద్ఘాత పూర్వకమైన ఆప్రకటనలో 1918 సం॥ నవంబరులో (జర్మనులు ఓడిపోయి సంధి కోరినపుడు) జరిగిన సంఘటనల గురించి సామాన్యంగా నాజీలు తెలిపే ఆరోపణలన్నిటినీ వివరించి, "పరాసుజాతికి ఏమాత్రము కీర్తికరము కానట్టియు, జర్మను జాతికిమాత్రము దారుణ పరాభవామానమైనదియు శల్యనమైనదియు వేధించుచున్నట్టియు ఆ సంస్కృతిని శాశ్వతముగ తుడిచివేయుటకుగాను అనాడు ఆ ప్రదేశమున ఆ విధముగ పరాసులకు యుద్ధవిరమణషరతుల నందచేయుటకేర్పాటు లాచరింపబడెనని ఆ ఉపోద్ఘాతమున జెబుపబడెను.

పరాసుజాతి అత్యంత ధైర్యసాహసములతో పోరాడి తుదకు పూర్తిగ పరాజిత మొనర్పబడిన పరాసుజాతికి అవమానకరముగ నుండ షరతుల విధించునుద్దేశము జర్మనీకి ఏమాత్రమును లేదనియు, జర్మనులు తమషరతుల పత్రమునందు ఉపోద్ఘాతమున ప్రకటించిరి. (బి బి సి బ్యూరో)

బ్రిటిషు పత్రికావిమర్శలు

లండను, జూన్ 22:—

పరాసు యుద్ధ విరమణ షరతులను గురించి వివరము లేమియు ఇంతవరకును తెలియకపోవుటచే ఈరాయబారముల గురించి ఇచటి పత్రికలు ఇంకను వ్యాఖ్యానమొనర్చుటలేదు. కాంపిన్నీలో యుద్ధవిరమణ షరతుల సమర్పణ దృశ్యమును గురించి జర్మనులు ప్రకటించిన వార్తలను ఇచటి పత్రికలు పూర్తిగ ప్రకటించుచు, నాజీలు నుంచి నాటకసంధానకర్తలే యను విషయము నెరుగుదు కాదనజాలరని వ్రాసినవి.

కీటెలు నేవానిచదివివినిపించిన ఉపోద్ఘాతములో-జర్మనీ బ్రిటనుపై సాగింపనున్న పోరాటములో, ఫ్రాంసుగూడ తోడ్పడవలసి యున్నదను వాక్యములకు బ్రిటిష్ పత్రికలు ప్రాముఖ్యము నొసగుచున్నవి.

ఉపోద్ఘాతమునందలి విషయములను పత్రికలు చర్చించుచు, గత మహాసంగ్రామాంతమున జర్మను సైన్యములు పరాజితములై యుద్ధరంగమునసే నిలిచియున్నపను విషయము పుక్కిటి పురాణమని మాంచెస్టరు గార్డియను పత్రికయు, కల్పితకథయని డెయిలీటెలిగ్రాఫ్ పత్రికయు వ్రాసెను.

1918లో జర్మనులు సంధికోరినపుడు మిత్రమండలివారు జర్మనీని ఎంత అవమానం చేయవచ్చునో అంతవరకు చేసిరని నాజీలు గావించిన ఆరోపణను గురించి— సాధారణంగా జర్మనీకి అన్యాయము జరిగిన దని వ్రాస్తుండే మాంచెస్టరు గార్డియను పత్రిక విమర్శిస్తూ నాజీలు అంతకంటె చాల దారుణ మగు అవమాన చర్యలను కనిపెట్టి అవులు జరుపుతున్నారని, తమకు ప్రతికూలురగు ఆజర్మనులనందరిని నిర్బంధావాసాలలో నుంచి, మరణశిక్షలతో కొల్చి, కొరడాలతో కొట్టి, నాజీలు జర్మనులపై జరుపుచున్న పరాభవాలకంటె దారుణచర్య లుండవనీ వ్రాసినది.

ఫ్రాంసు ఉద్ధరణము

బ్రిటను యుద్ధముచేయును

ఫ్రాంసు సంధిషరతుల హైన్యము

బ్రిటిషు ప్రధాని ప్రకటన

లండను, జూను 22:—

బ్రిటిషు ప్రధాన మంత్రి చర్చిలు గారు ఫ్రాంసు సంధిచేసుకొనుటనుగురించి ఆషరతులను గురించి యీక్రింది విధముగా నొక ప్రకటన జేసిరి:—

బోర్డోలో నున్న ఫ్రెంచి ప్రభుత్వము జర్మనులు విధించిన షరతుల నొప్పుకొన్నమాట విని బ్రిటిషుప్రభుత్వము ఆశ్చర్యవిషాదముల జెందినది స్వదేశమున స్వాతంత్ర్యము, ఇతర దేశములతో సమానస్వాతంత్ర్యము, రాజ్యాంగాధికారము గల్గిన ఫ్రెంచి ప్రభుత్వము యేదైనను అటువంటి షరతులకు లొంగిపోవునని మేమనుకొనము. ఆ షరతులను ఫ్రెంచిప్రజలందరును అంగీకరించియెడల ఫ్రాంసునే గాక ఫ్రెంచి సామ్రాజ్యమునంతను గూడ జర్మనీ ఇటలీ నియంతల దయాదాక్షిణ్యములకు అధికారమునకు లోనగునట్లు చేయును. ఫ్రెంచిప్రజలను అణచియుంచి మిత్రదేశమునకు ప్రతికూలముగా పనిచేయవలసినదిగ నిర్బంధించును. బోర్డో ప్రభుత్వముయొక్క అంగీకారముతో మిత్రదేశము నెదుర్కొనుటకు ఫ్రాంసుదేశము నుపయోగించుకొనుటయే గాక ఫ్రెంచి సామ్రాజ్యము నందు గల సాధనసంపత్తి యంతయును, ఫ్రెంచి నౌకాదళమునుత్వరలో నేఉపయోగమునుసాధించుకొనుటకు శత్రువు స్వాధీనము చేసుకొనును.

ఇంతమాత్రమున బ్రిటిషుప్రభుత్వము భయపడదు. ఏమైనను పరే. సేలమీద, సముద్రముమీద, గాలిలో యెక్కడ అవసరమైన నక్కడ యుద్ధమును జేయుగలరనే నమ్మకము వారికి గలదు. గ్రేటుబ్రిటను విజయము గాంచినపుడు బోర్డో ప్రభుత్వ మేమి చేసినప్పటికిని ఫ్రెంచిప్రజల స్వాతంత్ర్యమును అపేక్షించును. బ్రిటిషువిజయము సాధ్యమైనపుడే ఫ్రాంసు యథాప్రకారము మహోన్నతిజెంది ఆప్రజలు స్వాతంత్ర్యమును బొందెదరు.

నాజీ దండయాత్రవలన నలిగిపోయిన యితర దేశముల ధీరులు యుద్ధమున నిశ్చలభావముతో పోరుచున్నారు. అవిధముగానే శత్రుబలమునందు చిక్కని ఫ్రెంచి వీరందరును యీ ప్రయత్నమున దోడ్పడి స్వరలో విజయము నిశ్చయముగ సమకూరునటుల జేయవలెనని బ్రిటిషుప్రభుత్వము కోరుచున్నది. ఫ్రెంచి ప్రజలు యెక్కడ వున్నప్పటికిని తమశక్తి నంతను స్వాతంత్ర్యశక్తిని జెందుట కుపయోగించెదరుగాక! ఆ సిద్ధాంతిని నిశ్చయముతో అనుసరించు నెడల విజయము నిశ్చయము."

(రూటరు)

ఫ్రెంచి బానిసత్వమా?

ప్రజలు యుద్ధము చేయవలెను

జెనరలు డేగాలు సందేశము

లండను, జూన్ 23:—

చేనో ఫ్రెంచి మంత్రివర్గంలో సైనిక కార్య నిర్వహణ ప్రధానియైన జెనరలు డేగాలు నిన్న రాత్రి యూరోపువార్తలు చెప్పేటప్పుడు ఫ్రెంచిభాషలో రేడియోలో మాట్లాడుతూ, ఫ్రెంచి ప్రభుత్వము శత్రువుకు లొంగిపోవటానికి హక్కులేదనిన్ని, యిప్పుడు తాత్కాలికంగా సంధిచేసుకొనుట అనగా బానిసత్వానికి లొంగిపోవుట అనిన్ని చెప్పిరి. ఆయన యింకా యిట్లు మాట్లాడిరి:—

"ఫ్రెంచి ప్రభుత్వము తాత్కాలిక సంధిని గోరినందువలన శత్రువు విధించిన షరతులేవో తెలిసినవి. ఈ షరతుల ప్రకారం ఫ్రెంచి సైనికదళం, నౌకాదళం, విమానదళం పూర్తిగా రద్దుచేయవలసి ఉంటుంది. ఆయుధము లన్నియు శత్రువు కొప్పజెప్పవలెను ఫ్రాంసుదేశమంతా శత్రువు ఆక్రమించును ఫ్రెంచిప్రభుత్వము జర్మనీ ఇటలీలు చెప్పినట్లు నడుచుకోవలెను.

ఈ విధంగా లొంగిపోవటం, బానిసత్వంలో పడి ఉండటం చాలామంది ఫ్రెంచివారి కిష్టము లేదు. మిత్రమండలి ఒప్పందల లేకుండా యుద్ధము చాలించమని ఫ్రాంసు హామీయిచ్చినది. మిత్రమండలి యుద్ధముచేయుచున్నంతకాలము ఫ్రెంచి ప్రభుత్వము శత్రువుకు లొంగుటకు హక్కులేదు. సైనిక విధానమునందు లోపముతోను, యుద్ధకార్యములందు చేసినతప్పులతోను ప్రభుత్వము యీ మధ్యచేసి యుద్ధములో ఓడిపోతామే అనుభావముతో నుండుట చేతను ఫ్రాంసు యుద్ధమున ఓడిపోవుట తటస్థించినది అయినప్పటికిని మన కెంతో సామ్రాజ్యమున్నది, నౌకాదళమున్నది, బంగారమున్నది మిత్రమండలి అమూల్యమైన సాధన సంపత్తితో సముద్రాధిపత్యముతో తోడ్పడుటకు సిద్ధముగ నున్నది అమెరికాపారిశ్రామికముగా సహాయము నెంతేని చేయగలదు.

మన దేశక్షేమమును, గౌరవమును, ఆలోచించుకొని ఫ్రెంచిప్రజలు స్వాతంత్ర్యము నపేక్షించువారు యెక్కడ నున్నను యే సాధనము చేసైనను యీ సంరంభమును నడుపుటకు దీక్షతో నుండవలెను. అందుచేత సాధ్యమైనంతవరకు ఫ్రెంచి సైన్యము నొకచో చేర్చుట అవసరము. సైనిక నివహములను చేర్చుటకును, ఆయుధ సామగ్రిని తయారు చేయుటకును అవకాశములున్న తావులన్నిటిగుండును ప్రయత్నించవలెను. నేను యీ జాతీయకార్యమును ఇంగ్లాండులో చేసెదను ఫ్రెంచివాయరులు, సిపాయీలు, నావికులు, వైమానికులు అందరులు నాతో నుత్తర ప్రత్యుత్తరముల జరుపవలెనని కోరుచున్నాను. స్వతంత్రముగ నుండవలెనని కోరు ఫ్రెంచిప్రజలందరును నామాటనని నన్ను అనుసరింపవలెనని కోరుచున్నాను.

ఫ్రాంసు గౌరవ స్వాతంత్ర్యముతో చిరకాలము వర్ధిల్లుగాక! (రాయిటరు)

రుమేనియమార్పు

నియంతృత్వ పరిపాలన స్థాపింపబడుట

కెరోలు రాజుగారి ప్రకటన

"ఇకమీద ఇటలీ-జర్మనీలతో చేరుతుంది"

బుకారెస్టు, జూను 22:—

గతరాత్రి కెరోలురాజుగారు ఒకశాసనం ప్రకటించారు. ఈ శాసనంవలన, రుమేనియా దేశంలో ఇకమీద, సంపూర్ణమైన నియంతృత్వ పరిపాలన యేర్పడుతుంది ఇంతవరకు జాతీయపక్షపక్ష్మేళనము అనేపేరుతో వ్యవహరింపబడుచు జాతీయైక్యతకోసం పాటుపడుచున్న పక్షాలు ఇకమీద, కెరోలు రాజుగారి నాయకత్వమున సేవనలు పార్టీ అనేపేరుతో నియంతృత్వ పక్షముగా ఏర్పడి పరిపాలన సాగిస్తుందని పై శాసనములో ప్రకటింపబడింది.

ఇకమీద సేవనలు పార్టీవారు రుమేనియా ప్రభుత్వమును, సంఘ జీవితమును గూడ నిర్వహించెదరు అని ఆశాసనములో ప్రకటింపబడింది. ఇకమీద ప్రతివ్యక్తిగూడా తనశక్తికొలదిగ దేశయోగక్షేమాలకొరకు వినియోగించేటట్లు చేయడానికి సేవనలుపార్టీవారి ప్రథమాదర్శం.

జర్మనీ-ఇటలీలతో చేరుతుంది

ఇకమీద రుమేనియా ప్రభుత్వం అవలంబించే విదేశాంగవిధానము "కరెంటులు" అనే పత్రికలో సూచింపబడింది.

"ఇకమీద మేము జర్మనీ-ఇటలీ ప్రభుత్వముల ననుసరించి, వారవలంబించునట్టి విధానమునే అనుసరించెదము. ఇకమీద రుమేనియాకు జర్మనీ-ఇటలీలతో గల స్నేహపాశములు మరింత దృఢమై ఉభయులకును సన్నిహితత్వం అధికమగుతూ వుంటుంది"

కెరోలు రాజుగారు మరియొక శాసనము ప్రకటించారు. ఆ శాసనం క్రింద, ప్రస్తుతం క్రొత్తగఏర్పరుపబడిన నియంతృత్వ రాజ్యాంగాన్ని సుస్థిరంచేసి రక్షించడానికి నిబంధనలు ప్రకటింపబడినవి. ఈశాసనం ప్రకారం-దేశీయ రాజ్యాంగ నిర్మాణంలో యేవిధమగు మార్పులు గాని చేయడానికి ప్రయత్నించడం రాజద్రోహంగా పరిగణింపబడుతుంది. ప్రభుత్వోద్యోగులలో ప్రతివారుగూడ ఈ పక్షంలో సభ్యులై తీసేతప్ప, ఏ వ్యక్తిగూడ ఇకమీద ఉద్యోగంలో వుండుటకు వీలులేదు. ప్రస్తుతమున్న వుద్యోగస్థులు ఈ పార్టీలో చేరడానికి ఆగస్టు 1 తేదీవరకు గడువు ఇవ్వబడింది.

రుమేనియా ఇంతవరకు జర్మనీ ఇటలీలతో అనుకూలంగా లేదు. రుమేనియామీద యెవరైనా దండెత్తితే, ఆ దండయాత్రను రుమేనియా నిరోధించ నిశ్చయించుకుంటే, రుమేనియాను రక్షించుటకు తాము తమ సమస్త బలంతోను వచ్చి సహాయం చేసెదమని 1939 సం॥ ఏప్రలు 13 తేదీన బ్రిటిషు ప్రభుత్వంవారు, పరాసుప్రభుత్వంవారు హామీ చేసియున్నారు.

మంత్రి బెనెను పార్లమెంటుసభ్యులుగ ఎన్నుకొనబడుట

లండను, జూను 21:—

మంత్రివర్గపు పునర్నిర్మాణ సమయమున కార్మికపక్షమునకు చేరిన బెనెనుగారిని కార్మిక శాఖ మంత్రిగ చర్చిలుగారు నియమించియుండిరి. వీరు పార్లమెంటుసభ్యులు కానందున కామన్సు సభలో స్థానము సంపాదించుటకు సెంట్రలు లాండ్సువర్తు నియోజకవర్గమున ఏర్పడిన ఖాళీకి అభ్యర్థిగ నిలిచిరి. ప్రతిస్పర్ధి లేనందున పోటీలేకయే వీరు ఎన్నుకోబడిరి.

ఇండియా ప్రభుత్వచట్టము

అవసరమార్పుల బిల్లు

కామన్సుసభలో జూన్ 25 న తేది ప్రవేశపెట్టబడును,

లండను, జూను 22:—

ఇండియా బర్మా ప్రభుత్వ చట్టములందు కొన్ని అవసరమగు మార్పులను గావించుటకై ఇండియామంత్రి అమెరిగారు జూను 25 వ తేదీ కామన్సుసభలో ఒక బిల్లును ప్రవేశపెట్టెదరని ఒక అధికారప్రకటన గావింపబడినది.

ఈజిప్టుప్రధానిరాజీనామా

కొయులిషను ప్రభుత్వమేర్పడునని సూచన

రాజుగారు వివిధపక్షముల నాయకులతో సంప్రదించుట

కైరో, జూన్ 22:—

ఈజిప్టుఫరూకుగారు నేటిదినము అలెక్జాండ్రియానుండి కైరోకు వచ్చిరి. నిన్నటిదినము ప్రధానమంత్రి ఆలిమెహరుపాషాగారు రాజీనామా ఇచ్చుటచే నూతనమంత్రివర్గము ఏర్పరచుటకు వివిధపక్షములనాయకులతో సంప్రదింపులు జరుపఫరూకురాజుగారు కైరోకు వచ్చినట్లు ఊహింపబడుచున్నది. ఇంతకుముందు ప్రధానమంత్రులుగ పనిచేసినవారిని, పార్లమెంటుసభల అధ్యక్షులను, మరికొంతమంది నాయకులను రాజుగారు పిలవనంపి వారితో నేడు సంభాషణలు జరిపిరి. నాహాస్‌పాషాగారినికూడ రాజుగారు పిలవనంపి మాట్లాడిరి. ఆలిమెహరుపాషాగారి రాజీనామాను రాజుగారు అంగీకరించెదరనియు, అన్నిపక్షముల ప్రతినిధులతో జాతీయప్రభుత్వ మేర్పడునేనియు ఊహింపబడుచున్నది.

జార్జిరాజు సందేశము

లండను, జూను 22.—

జార్జిరాజుగారు ఈజిప్టురాజుగారికి స్నేహరీత్యా ఒకసందేశము పంపిరనియు, నేటిదినము కైరోలోని బ్రిటిషురాయబారి ఫరూకు రాజుగారిని సందర్శించి ఈ సందేశము నందజేయుదురనియు తెలియుచున్నది

జర్మనీతో విరోధంలేదు

సోవియటురష్యా వైఖరి

బాల్టికురాష్ట్రాలలోసైన్యాంనిలుపుటలో ఉద్దేశం

మాస్కో, జూను 22:—

లట్వియా, ఎస్తోనియా, లిథేనియా మొదలగు బాల్టికు రాష్ట్రాలలోవున్న సోవియటుసైన్యం 18 లేక 20 డివిజనులకంటె ఎక్కువలేదని, కొంతమంది వదంతులు వేయుచున్నటుల 100 డివిజనులు కాదని, సోవియటు ప్రభుత్వమువారి టాస్ వార్తా సంఘమువారు మాస్కోరేడియో ద్వారా ప్రకటించుచున్నారు.

"ఈ సోవియటుసైన్యం జర్మనీ సరిహద్దులలో కేంద్రీకరింపబడి యున్నదనువార్త నిజమగాదు. ఈ సైన్యం బాల్టికదేశాలలో అక్కడక్కడ వేర్వేరుప్రదేశాలలో నుంచబడినవి. అందుచే ఆ సైన్యాలు, ఆ దేశాలకు సహాయంచేయడానికి రష్యా యెంపనహామీని సంతృప్తిపరచుటకు మాత్రమే ఉపయోగించునుగాని, జర్మనీకి ఒత్తిడి గలిగించడానికి ఉపయోగపడవు.

సోవియటు రష్యాసు—జర్మనీకి గల సంబంధములు చాలా ఆన్యోన్యంగా వుంటున్నవి ఈ ఆన్యోన్యత, పై విధమగు వదంతులవలన భంగపరుపబడజాలదు." అని సోవియటు అధికారులు ప్రకటించారు. (రూటరు)

బర్లినులోని అమెరికా పత్రికాప్రతినిధులు

దేశమునుండి వెడలగొట్టుటకు కారణము

న్యూయార్కు, జూను 22:—

బర్లినులో అమెరికా పత్రికాప్రతినిధులుగ నున్న బార్నెసు, హిర్‌షార్లు ప్రభుత్వమువారు జర్మనినుండి వెడలగొట్టిరని నిన్నటిదినము ఒక వార్త ప్రకటింపబడెను. రష్యాసేనలు బాల్కను రాజ్యములను ఆక్రమించుకొనుట బర్లిను ప్రభుత్వమునకు ఆగ్రహము కలుగజేసినదనియు, రష్యా నైఋతిని హిట్లరుఎన్నటికి మరువజాలనియు బార్నెస్‌గారు అమెరికాకు ఒక వార్త పంపినదనియు, జర్మని ప్రభుత్వపు తుత్తరపుల కిదియే కారణమనియు తెలియుచున్నది.

అమెరికా యుద్ధసామగ్రి నిలువలు

మిత్రమండలికి విక్రయించు విషయమై నియమములు విధింపబడుట

అమెరికా నౌకాబలము వృద్ధిచేయ 100 కోట్ల డాలర్లు

వాషింగటను, జూను 22:—

అమెరికా సైనిక నావిక శాఖలయందు అవసరములకన్న అధికముగ నిలవయున్న యుద్ధసామగ్రిని మిత్రమండలి రాజ్యములకు విక్రయించు విధానమును ఇంతకరకు రూజ్‌వాల్టుగారు ఆనుసరించుచుండిరి. ఇట్టి విక్రయముల విషయమై కొన్ని నియమములను విధించు బిల్లు నేటి దినము సెనేటు సభలో ఏకగ్రీవముగ ఆమోదింపబడెను. విక్రయింపబడు సామగ్రి ఆయాశాఖల అవసరములకన్న అధికమైనదని నావికశాఖాధికారి సర్టిఫికేటు ఇవ్వవలయుననియు, ఇందులకు సంబంధించిన రికార్డులన్నిటిని కాంగ్రెసువారు పరిశీలించి ఆమోదింపవలయుననియు ఆటుపిమ్మటనే విక్రయము జరగవలయుననియు ఈ బిల్లు సూచించుచున్నది. సెనెటుసభ నావికశాఖ స్థాయి సంఘపు అధ్యక్షులు సెనెటరు వాల్షువారు ఈ బిల్లును ప్రతిపాదించిరి.

నౌకాదళాభివృద్ధికి 100 కోట్ల డాలర్లు

వాషింగటన్, జూను 22:—

అమెరికా నౌకాదళాభివృద్ధికై 100 కోట్ల డాలర్ల వ్యయమును ఆమోదింపవలయునని ప్రభుత్వసభ్యుడు గావించిన ప్రతిపాదనపై నేటిదినము ప్రతినిధుల సభలో చర్చ జరిగెను. ప్రతినిధుల సభ నౌకాశాఖ స్థాయిసంఘపు అధ్యక్షుడు విన్సనుగారు బిల్లును బలపరచుచు ఇట్లు చెప్పిరి:—

ఈబిల్లునందు సూచింపబడిన విధమున అమెరికా నౌకాబలము వృద్ధిచేయబడినచో అమెరికానౌకాబలము సాటిలేనిదిగ నుండును. ప్రపంచచరిత్రలో ఇంతటి నౌకాబలము గల రాజ్యము మరొకటి యుండలేదు. ఇతరదేశములలో జర్మని ఇటలీ ప్రభుత్వములు యుద్ధనావలను నిర్మించుచున్నవి. ఇప్పటికే దక్షిణ అమెరికాలో నాజీలకు ఒక విధమగు ప్రాబల్యమేర్పడియున్నది. అట్లాంటికు పసిఫికుసముద్రముల సంరక్షణ బాధ్యత అమెరికాపై నుండుటచే అమెరికా నౌకాబలమును వృద్ధిచేసికొనుట అవసరము.

బిల్లు ఆమోదింపబడుట

ప్రతినిధుల సభలో బిల్లు ఏకగ్రీవముగ ఆమోదింపబడెను. సెనేటు సభవారు కూడ బిల్లును ఆమోదించి అధ్యక్షునిసంతకమునకు పంపిరి.

బ్రిటనుకు అమెరికా విమానములు

న్యూయార్కు, జూను 22:—

న్యూయార్కులో మిచెలు ఫీల్డునుండి 55 విమానములు నేడు బ్రిటనుకు ప్రయాణమైనవి. న్యూయార్కులేవులో నేటిదినము మరి 38 విమానములు బ్రిటనుకు ఎగుమతి చేయబడినవి.

జర్మను విమాన కర్మాలయాలపై బాంబులు

రెండు తీవ్రమైన ప్రేలుళ్లు జరుగుట

ఆరు మందుసామగ్రి రైళ్లను పడగొట్టుట

(రూటరు)

లండను, జూన్ 22:—

బ్రెమెను, కాస్సెలు, రాస్టెన్‌బర్గ్, గాటింజెనులలో ముఖ్యమైన జర్మను విమానకర్మాగారములపైన, సామగ్రి కొట్లపైన, బ్రిటిషు బరువు బాంబరు నిన్నరాత్రి బాంబులు వేసినవి. బ్రెమెనులోని భోకోవుల్కు విమాన కర్మాలయముపై బాంబులు పడినతర్వాత రెండు తీవ్రమైన ప్రేలుళ్లు జరిగినవి. ఆరుసామగ్రి, మందుగుండు సామానుల రైళ్లు పడగొట్టబడినవి. ఈ రైళ్లు అస్నబ్రక్కు, బ్రెమెనుమధ్యనుండినవి. ఇతరచోట్లనుండిన రైళ్లుగూడ పడగొట్టబడినవి. ఎస్సెనులోని క్రప్పు కర్మాలయమునకు అనేక బాంబులు తగిలినవి. అని, విమానమంత్రి వార్తామండలి తెలుపుచున్నది.

ఇతర బాంబర్లపని

నిన్నపగలు బ్రిటిషువిమానములు వాయవ్య జర్మనీపైపరిశీలనాయాత్రలుజరిపి, రెండువిమానాశ్రయములపైన నూనెను శుద్ధముచేయు కర్మాలయం పైన బాంబులువేసినవి. అన్ని విమానములు తిరిగివచ్చినవి.

నిన్నరాత్రి బాంబర్లు ఉత్తర, పశ్చిమ జర్మనిపై విస్తారంగా సంచరించి, ఎక్కువ ప్రాముఖ్యమైన మిలిటరీ లక్ష్యములపై బెబ్బతీసినవి. రెండు విమానములు కనబడుటలేదు. ఈ పరిశీలన విమానములు నేడు ఉత్తర సముద్రములో పెద్దశత్రు సరఫరా నావపై బాంబులువేసి ముంచినవి, అని విమానమంత్రివర్గప్రకటన తెలుపుచున్నది.

ఫ్రాన్సుకు జర్మని షరతులు

ఇటలీతో ఫ్రాన్సు ప్రతినిధుల సంభాషణలు

అమెరికా పత్రికల సూచనలు

న్యూయార్కు, జూన్ 23:—

న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను పత్రిక వాషింగటనువిలేఖరి ఆపత్రికకు ఈ క్రింది వార్త పంపెను:—

జర్మని ప్రభుత్వము ఫ్రాన్సు ప్రతినిధులకు క్రింద వివరింపబడిన నాలుగు షరతులను సూచించిరనియు, ఈ షరతులను ఫ్రాన్సు ప్రతినిధులు అంగీకరించి సంతకములను చేసి రనియు రూఢిగ తెలియుచున్నది.

(1) యుద్ధము జరుగుచున్నంతకాలము అట్లాంటికు సముద్రము, ఛానెలునందలి ఫ్రాన్సు రేవులు జర్మనిసేనల ఆక్రమణయందుండును.

మధ్యధరా సముద్రమునందలి ఫ్రాన్సు రేవు నగరముల విషయమై ఫ్రాన్సు ప్రభుత్వము వారితో ప్రత్యేకముగ ఒడంబడిక గావించు కొనవలెను.

(2) ఫ్రాన్సు నౌకాదళములకు చేరిక యుద్ధనావలయందలి ఆయుధములను తీసివేయవలెను.

ఇతర సముద్రము లందున్న ఫ్రాన్సు యుద్ధనావలను ఫ్రాన్సు ప్రభుత్వమువారు పిలువనంపించి ఇట్లు చేయవలెను.

(3) పారిస్‌నగరముతో సహా ఫ్రాన్సురాజ్యములో మూడవవంతు జర్మనిసేనల ఆక్రమణమునకు వదలివేయవలెను.

(4) ఖాయము రాజీమరతులవిషయమై సంభాషణలు ముగియువరకు ఫ్రాన్సు రాజ్యభాగములను ఇతరప్రభుత్వములకు మార్చు ప్రయత్నములు జరుగవు

ఇటలీతో సంప్రదింపులు

న్యూయార్కు, జూన్ 23:—

కొలంబియా బ్రాడ్‌కాస్టింగుసిస్టంవారీక్రిందివార్త ప్రకటించుచున్నారు:—

యుద్ధవిరామనివిషయమై ఇటలీతో సంభాషణలు జరుపరోమునకు వెళ్లిన ఫ్రాన్సుప్రతినిధులు నేటిదినము ఇటలీ ప్రభుత్వపు ప్రతినిధులతో సంభాషణలు ప్రారంభించెదరు. రెండుమూడుదినములు సంభాషణలు జరుగునని తెలియుచున్నది ఇటలీప్రభుత్వమువారు విపరీతపు కోరికలను కోరకుండునట్లు జర్మని ప్రభుత్వము తమపలుకుడి నుపయోగించెదరని తెలియుచున్నది.

ఇల్లిసోదా

కలకత్తా, జూన్ 22:—

కలకత్తానగర ఉత్తరభాగములో కొన్ని ఇల్లిసోదాచేసి నలుగురు యువకులను పోలీసువారు పట్టుకొనిపోయిరి. ఈ ఇల్లలో కమ్యూనిస్టుగ్రంథములు కరపత్రములు దొరకెను. (అ. ప్రె.)

కడపజుమ్మామసీదుతగాదా

అప్పీలు కొట్టివేయుట

కడప, జూను 20:—

కడప జుమ్మామసీదు ఫెస్‌ఇమామ్ గారైన మిస్టర్ హకీమ్ మహమ్మద్ రహింతుల్లా సాహెబ్‌గారిని వంశపారంపర్యముగా వచ్చిన ఫెషఇమాం పదవినుండి ముత్తవెల్లి గారును, జుమ్మామసీదు కమిటీ సభ్యులను తొలగించుటకు హక్కులేదనియు, జుమ్మామసీదులో ఫెషఇమామ్ నిర్వర్తింపవలసిన కార్యములను తాను నిర్వర్తింపకుండ ముత్తవెల్లి గారైన మిస్టర్ మహమ్మద్ హుసేన్, మరి ఇతరులను ఆటంకపరుపకుండ కేసు తీర్మానమగువరకును తాత్కాలిక ఇన్‌జంక్షన్ యివ్వవలయునని కడపజిల్లా మునసబుగారి యెదుట అర్జీపెట్టుటయు, కడపజిల్లా మునసబుగారు ఆదేవిధముగా ముత్తవల్లి, ఇతరులను కేసు తీర్మానమగువరకు మిస్టర్ హకీమ్ రహింతుల్లాగారు ఫెషఇమాంగా చెలాయించు కార్యములలో జోక్యము కలిగించుకొనకూడదనియు ఉత్తరువును గావించియుండు విషయము లెల్లయు సంపూర్ణముగా ఇదివరకే "ఆంధ్రపత్రిక" యందు ప్రకటింపబడినవి.

జిల్లామునసబుగారు గావించిన తాత్కాలిక ఇంజంక్షన్ ఉత్తరువును రద్దుచేయవలెనని జుమ్మామసీదు ముత్తవెల్లిగారైన మిస్టర్ మహమ్మద్ హుసేన్‌గారు జిల్లాకోర్టులో అపీలుచేసిరి.

జిల్లాజడ్జిగారైన శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యం అయ్యర్‌గారు "మతసంస్థకు సంబంధించిన ఒక ఉద్యోగి తనఉద్యోగము వంశపారంపర్యమైనదని వాదించునపుడు అతడు ముత్తవెల్లి నౌకరి కాదనియు, ప్రజలకుగూడ నౌకరికాదనియు, ప్రజాసామాన్యము ఒప్పవలపై ఆ ఉద్యోగము ఆధారపడియున్నదని చెప్పుట న్యాయసమ్మతమైనది కాదనియు, వ్యవహార యోగ్యమైనది కాదనియు, భవనములయొక్క సమూహము అట్టి హక్కులను చలాయింపజాలదనియు, అట్టి పదవి ప్రజలయొక్క దయాదాక్షిణ్యముపై ఆధారపడజాలదనియు భావించి, "ఈ కేసులో మిస్టర్ హకీమ్ రహింతుల్లాసాహెబుగారు తాత్కాలిక ఇన్‌జంక్షన్ పొందు హక్కు కలిగియున్నారని" జిల్లా మునసబుగారు తెలిపిన అభిప్రాయముతో వ్యతిరేకించుచూ అపీలుఖర్చులతోకూడ త్రోసివేసిరి.

శ్రీయుతులు కె. సీతారామయ్య, వి. కృష్ణమాచార్లు, వి. రాధాకృష్ణయ్యగార్లు రెస్పాండెంటుపక్షమునను, శ్రీయుతులు కే సుందరరావు, జె. పిచ్చయ్య, యస్. కృష్ణమాచార్లు, కె లక్ష్మణరావుగార్లు అప్పెలెంటు పక్షమునను వాదించిరి. (స్వ. వి.)

ఫ్రాంసులో యుద్ధము

జర్మను లింకను చొచ్చుకొని వచ్చుచుండుట

పోర్చుగలులోనికి వేలకొలది శరణార్థులు

బోర్డో, జూను 22:—

పరాసు ప్రభుత్వ సైనికాధికారు నీ క్రింది ప్రకటనను గావించిరి: నిన్నటి దినమున అగ్రభాగంగా నడచుచున్న జర్మను సైన్యములు, దిసువ లోయరు రాష్ట్రమునకు ఇంకా దక్షిణంగా లారోషీ-పర్-యాన్ వైపునకును పాయిటగ్న వైపునకును చొచ్చుకొని వచ్చుచున్నవి.

రోనునదీలోయ ప్రాంతములో జర్మను సైన్యములు ఇసెరే ప్రాంతము వైపునకు వచ్చుచున్నవి. ఇచట జర్మనులు తమ వత్తిడిని ఇదివరకు కంటె అధికతరం చేశారు.

దక్షిణరంగంలో మాంటో బ్లాంకునకును సముద్రమునకును మధ్యభాగములో ఇటలీ సైన్యములు చాలచోట్ల యెదిర్చెను. కాని పరాసు సైన్యాలు వానిని నిలువరించినవి.

బర్లిను ప్రకటన

బర్లిను, జూను 22:—

జర్మను సైనికాధికారులు లీక్రెందివిధముగ ప్రకటన చేసిరి: లాయర్ నదికి దక్షిణంగా అచ్చట చట ఉభయపక్షాలకు పోరాటాలు జరిగినవి. అందులో ముఖ్యంగా మాంట్ కంటూర్, లిగూల్, చాటిలన్-పర్-ఇంద్రేలివద్దను సెయింటు ఎంటీనువద్దను, రోనే వద్దను జరిగిన పోరాటం ముఖ్యముగా పేర్కొన దగియున్నది. రోను నదిమీద అండనీవద్ద ఒక చిన్న జర్మనదళం, తీవ్రమైన పోరాటం జరిగిన పిదప, చాల టాంకులనుగూడ కలిగియున్న శత్రు సైన్యాల దెబ్బతినియనును తిరుగ కొట్టివేసి.

అల్పున్న పర్వత ప్రాంతాలలో ఇటలీ సైన్యములు కొన్ని ప్రదేశములను ఎదిర్చి పట్టుకొన ప్రయత్నించిరి. కాని వారు సఫల ప్రయత్నులు కాలేదు.

జర్మను ఆక్రమిత ప్రాంతాలనుండి శరణార్థులు

లిస్బన్, జూన్ 22:—

ఫ్రాంసునుండి 500 మంది బ్రిటిషు ప్రజలు, శరణార్థులై బ్రిటనువచ్చిచేరిరి. రేపటిలోగా మరి 8000 మంది వచ్చెదరని అనుకొనుచున్నారు.

బెల్జియం, ఫ్రెంచి శరణార్థులతో నిండిన రెండు స్టీమరులు ఇచటకు వచ్చిచేరినవి. వీరిలో చాలమంది బెల్జియను ప్రముఖులు గలరు.

జర్మను ఆక్రమిత ప్రాంతాలనుండి ప్రజలు వేలకొలదిగా పోర్చుగలులోనికి శరణార్థులైవచ్చి పడుచున్నారు.

బెల్జియం మంత్రివర్గం వచ్చింది

బెల్జియము ప్రధానమంత్రియును పియార్లటు గారును, వారితోబాటు ఇతర బెల్జియను మంత్రులును, నిన్న ఉదయము స్పెయిను సరిహద్దులు దాటి పోర్చుగలును ప్రవేశించిరి.

పోర్చుగలు 800 వ స్వాతంత్ర్యదినోత్సవము లచే ఇచట హోటళ్లు అన్నియు నిండియున్నవి. అందుచే, ఈ శరణార్థులకు ప్రైవేటు గృహస్థు ఇండ్లలో బస లేర్పరుపబడుచున్నవి.

లక్సెంబర్గురాణియు, ఆమెబిడ్డలును నేడిచటకు వచ్చెదరని తెలియుచున్నది. (రూటరు)

భారతదేశ పరిశ్రమాభివృద్ధి

యుద్ధమువలన కలిగిన అవకాశము

లాహోరు, జూన్ 22:—

ప్రస్తుత యుద్ధము అత్యంత అనర్థదాయకమేయైనను భారతదేశ పరిశ్రమాభివృద్ధి కది యెంతేని సహకారిగా నుండునని సప్తమ ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్సు సభలో సుపన్యసించు సేట్ రామకృష్ణ డాల్మియాగారు చెప్పిరి. యంత్రములు తయారుచేయవలెననియు, దేశరక్షణకై యేర్పాటులు చేయవలెననియు యెన్నాళ్లనుండియో మన నాయకులు కోరుచుండినను లాభము లేకపోయెను. ఈ యుద్ధమువలన ప్రభుత్వమువారి కండ్లు తెరిపిడి పడెనని ఆయన చెప్పెను.

హెచ్చులాభముల పన్ను, రైల్వే ఛార్జీల హెచ్చింపు, ఎక్సైజు డ్యూటీలవిషయములో వర్తకులు ప్రభుత్వమునకు సహాయముచేయసిద్ధముగా నుండిరిగాని ప్రభుత్వమువారు పరిశ్రమల అభివృద్ధి విషయమై అంత ఉత్సాహము వహింపకపోయిరని ఆయన చెప్పెను.

ఎగుమతి సలహాసంఘ మేర్పరుపబడుట సంతోషదాయకమనియు, దానివలన చాల లాభము కలుగవచ్చుననియు ఆయన చెప్పెను.

ఎచ్. డి. మెహతాగారు

ఎగుమతిసలహాసంఘ మేర్పరుపబడినందు కు చేంబర్ అధ్యక్షుడు మెహతాగారు సంతోషము ప్రకటించిరి. పారిశ్రామికాభివృద్ధికి పరిశోధన చాల అవసరమనియు, పరిశోధనమును బాగుగా కొనసాగింపవలెననియు, ఆయన కోరెను.

యుద్ధసమయమున, బ్రిటిష్‌వారికి కావలసిన యుద్ధపరికరములను, భారతదేశములో కొనుచో పరిశ్రములు చాల అభివృద్ధి యగుననియు, ఈ దేశములో పరిశ్రములు స్థాపింపదలచువారికి అన్ని విధముల ప్రభుత్వమువారు సహాయము చేయవలెననియు ఆయన చెప్పెను. (అ. ప్రె.)

ఇటలీ జలాంతర్గామి లొంగిపోవుట

బ్రిటిషు ట్రాలరు సాహసచర్య

జర్మనుయుద్ధక్రూయిజరుకు మంచిదెబ్బ

(రూటరు)

లండను, జూను 22:—

అడ్మిరాల్టీ వారి ప్రకటన ఇట్లు తెలుపుచున్నది:—

ఇటలీవారి పెద్ద జలాంతర్గామి ఒకటి బ్రిటిషు నౌకాదళమునకు చెందిన ట్రాలరు "మూన్‌స్టోను"కు లొంగిపోయినది. ఆట్రాలరుపీడెను జలసంధిలో కాపలా తిరుగుచుండగా, నీటిలోపల ఉన్న జలాంతర్గామి గాలిగొట్టము కనబడినది. అది తక్షణమే నీటిబాంబులువేసి, ఆజలాంతర్గామిని పైకి రప్పించినది. తనవద్దనున్న టార్పెడోలు, రెండు 3.9 ఫిరంగులు, చిన్న ఫిరంగులు అన్నిటిని జలాంతర్గామి ప్రయోగించినది. ట్రాలరు తన 4 అంగుళముల ఫిరంగిని, లూయిసుఫిరంగినీ ప్రయోగించి, నాలుగు అంగుళముల గుండ్లతో దెబ్బతగిలించినది. తర్వాత జలాంతర్గామి లొంగిపోయినది. ఏడెనుకు పైర్జీలుగా తీసుకరాబడినది.

జర్మను యుద్ధక్రూయిజరుకు మంచి దెబ్బ

లండను, జూన్ 22:—

అడ్మిరాల్టీ, విమానమంత్రివర్గమువారు కలిసి ఈ క్రింది ప్రకటన చేసారు:—

మన నౌకాదళము, విమానశక్తులు రెండుకలిసి తీసినదెబ్బవల్ల 26 వేల టన్నుల జర్మను యుద్ధక్రూయిజరు "పాకెట్‌బాట్స్"కు చాలనష్టము కలిగినది. ఒక జర్మను డిస్ట్రాయరుకు టార్పెడో ఇగిలినది. "పాకెట్‌బాట్స్" ట్రాండ్‌హీంకేవునుండి బయలుదేరిన కొంతసేపటిలోనే మన జలాంతర్గామి ఒకటి దానినిచూచినది. జూన్ 13 వ బ్రిటిషు నౌకాదళమునకు చెందిన విమానములు వేసిన బాంబులలో ఒక బరువుబాంబు తగిలినందున చెడిపోయిన భాగమును మరమ్మత్తు చేసుకొనడానికి సురక్షితమైనచోటుకు అది బయలు దేరుచుండెనని స్పష్టమైనది దానికి మంచిరక్షణ ఉండినది. ఒక బ్రిటిషు జలాంతర్గామి దానిపై వేసిన టార్పెడోలలో ఒకటి దానికి తగిలినది. ఈ సంగతి తెలియగానే, దానివెంటనుండి గమనించుటకు కోస్తా విమానములు పంపబడినవి. తర్వాత కొంతసేపటికి నౌకాదళమునకు చెందిన విమానములలోని టార్పెడోబాంబరువిమానమొకటి దానిపై దెబ్బతీయ యత్నించినది. కాని, దానికి తగలలేదు. దానికి రక్షణగా నుండిన డిస్ట్రాయర్లలో ఒక దానికి టార్పెడో తగిలినది. మనవిమానములు రెండు తిరిగి రాలేదు. మరొక ఘంట తర్వాత కోస్తా విమానములు బాంబులు వేసినవి. తీవ్రమైన ప్రతిఘటనలో మనవిమానములు మూడు నష్టమైనా, అలాగే బాంబులు వేస్తూ ఉండినవి. మూడుబాంబులు తగిలినవి. జర్మనువిమానములను ఆపుటకు మనవిమానములు వెళ్లినవి. చూపు సాధ్యముగానందున మరేమిచేయ వీలులేకపోయినది.

పాకెట్‌బాట్సను డిస్ట్రాయర్లు, 50 మెస్సరుష్మిట్సు పోరాటవిమానములు రక్షించుచు నడిపించుచుండెనని అధికారర్యా తెలిసినది. ఫిరంగులు రెండే 1, 2 గోపురముల ప్రక్కన రెండు బ్రిటిషు విమానముల బాంబులు తగిలినవి. మరొకటి పడవ వెనుకభాగమున పూర్తిగా తగిలినది.

శత్రు నావలను బ్రిటిషు పరిశీలనా దళములు జట్లు జట్లుగా తొమ్మిది ఘంటల సేపు, బాంబులు వేయుటకు చెలుతురు అనుకూల మయ్యేటంతవరకు, వెంటాడుచుండినవి.

బ్రిటనుపై జర్మనువిమానదాడి

కొట్టిపారిపోయే పద్ధతి

లండను, జూను 22:—

ఇప్పటివరకు తెలిసినదానినిబట్టి నిన్నరాత్రి బ్రిటనుపైన జరిపిన దాడిలో నూరుకన్న తక్కువ జర్మనువిమానములు పాల్గొనినవి. అధికారరీత్యా ఇప్పటికి తెలిసినదానినిబట్టి శత్రువిమానము లేవీ కూల్చబడలేదు. కాని, వాటిలో అనేకములు చెడిపోయి తమస్థానములకు చేరగలిగియుండవని అనుకొనుటకు మంచికారణ మున్నది.

కొన్నాళ్లనుండు జరిగినదాడియంత విస్తారముగాకూడ ఇది జరగలేదు. కాని, అనేకమంది ప్రజలుమరల రాత్రి చాలాసేపు ఆశ్రయములలో ఉండవలసివచ్చెను. ఈశాన్యభాగములో కొట్టిపారిపోయే పద్ధతిని జర్మను విమానములు అనుసరించినవని అక్కడివారు అంటున్నారు మిలిటరీగాని పారిశ్రామికముగాగాని ప్రాముఖ్యంగల స్థలములను వెదకుటలో కాలమును జర్మను విమానములు వ్యర్థము చేయలేదని బాంబు చేయబడిన ఒకపట్టణ వాసి చెప్పెను.

"వాటిపై విమానధ్వంసక శతఘ్నిగోళములు ఒక్కమ్మడిగ పడినంగన తాళలేక, అవి పడి వడిగ కొన్నిబాంబులు వేసి పారిపోయినవి.

మాజిల్లాలో పడినవి పొలములలో కన్నములు చేసినవి" అని అతడు చెప్పెను.

ఇంగ్లాండు ఆగ్నేయభాగమున 3 చోట వేసిన బాంబులు ఎవరులేని ఇంటిపై పడినవి.

ఇంగ్లాండులో కొన్నిప్రాంతములందు తెల్లవారి 6-25 ఘంటలకు మరియొకమారు విమాన దాడిహెచ్చరిక ఇయ్యబడినది. విమానధ్వంసక ఫిరంగులు ప్రేల్చబడినవి. (రూటరు)

హంగుకాంగు ప్రాంతమున సంచలనము

సరిహద్దులవద్ద జపానుసేనలు

చైనాకు ఆయుధసామగ్రి రవాణా నిరోధించుటకై జపానుసంకల్పము

కాంటను, జూన్ 22:—

చైనాలో బ్రిటనుస్వాధీనమందున్న హంగుకాంగునుండి యుద్ధసామగ్రి చంగుకింగుకు పంపబడుచున్నదనియు, యుద్ధసామగ్రి సప్లైలను నిరోధింప జపాను సంకల్పించుకొనినదనియు దక్షిణ చైనాలోని జపానుసైనికాధికారులు ప్రకటించుచున్నారు. హంగుకాంగు సరిహద్దునం దున్న పోయాను జిల్లాకు నేడుజపాను సైనికదళములు పంపబడెను. హాంగుకాంగుకు ఉత్తరపు సరిహద్దులవద్ద నున్న నాన్‌టానుకు కొన్నిదళములు జపానుసేనలు పంపబడెను. వేలమంది జపానుసేనలు హంగుకాంగు కాలనీచుట్టు నిలిచియున్నవి. ఆప్రాంతములం దున్న దొంగలను, దోపిడిగాండ్రను తరిమివేయుటకై సేనలు పంపబడినవనియు, సేనలను పంపుటకుపూర్వము తమ ఉద్దేశమును జపాను ప్రభుత్వమువారు బ్రిటిషు అధికారులకు తెలిపిరనియు, ఆప్రాంతమువందలివారు భయపడవలసిన అవసరము లేదని బ్రిటిషు సైనికాధికారులు ఒక ప్రకటన గావించిరి.

ఇండో-చైనా

పాంగే జూన్ 22:—

ఇండో-చైనావిషయమై జపాను ఫ్రాన్సుప్రభుత్వములకు రాజీ కుదురుటచే ఇండో-చైనా నుండి హాంగుకాంగుకు రావల ప్రయాణము ఎట్టి నిర్బంధములులేక మరల సాగుచున్నది.

చైనాకు ఆయుధసామగ్రిసప్లయిలవిషయమై జపానుశోరికను ఫ్రాన్సుప్రభుత్వమువారు అంగీకరించినందులకు ఆక్షేపణ తెలుపుచు చైనాప్రభుత్వమువారు ఫ్రాన్సుప్రభుత్వమున కొకసందేశము పంపిరి.

ఖాక్సార్ ఉద్యమ నిర్మూలనము

మసీదులో 26 మంది అరెస్టు

లాహోరు, జూను 22:—

లాహోరు నగరమునందలి గోల్డెను మాస్కులో నేడు 26 మంది ఖాక్సార్లు అరెస్టుచేయబడిరి. నేడు వేకువజామున 200 మంది లాఠీపోలీసులు హఠాత్తుగా మసీదులోనికి జొచ్చిరి. మసీదు చుట్టు వారు కాపలా పెట్టి బయటినుండి లోపలి కెవ్వరును రాకుండ చేసిరి పోలీసులు వచ్చినప్పుడు మసీదుగేటు మూసియుండెను. కాని కాపలాకాయుచున్న ఒక ఖాక్సారు బిగిలు ఊడగా నిద్రపోవుచున్న ఖాక్సార్లు లేచి ప్రతిఘటించుటకు తలపడిరి ఖాక్సార్లనద్ద పారలు, వివిధాయుధకవచములు నుండెను. వీనితో వారు ప్రతిఘటనకు పూనుకొనిరి. కాని పోలీసులు రెండుగంటల సేపు వారిని ఆనుమయించి వారిని లోబరుచుకొని సెంట్రల్ జైలులకు తీసికొనిపోయిరి. ఖాక్సారులు యెడల నానుభూతిజూపుటకు లాహోరులో నెట్టి ప్రదర్శనములు జరుగలేదు దానితో లాహోరునందలి ఖాక్సారులందరునుపట్టివేయబడిరనిచెప్పవచ్చును. ప్రస్తుతము ఏ మసీదులోను ఖాక్సారులు లేరు. లాహోరులో స్థితిగతులు సామాన్యముగానే యున్నవి. అరెస్టు చేయబడిన 26 మందిలో లాహోరు ఖాక్సార నాయకుడు అలీఅహ్మదు జాన్, సింధునుండి 7 గురు ఖాక్సార్లు, కలకత్తానుండి నలుగురు, నాగపూరునుండి ముగ్గురు, మరియితరస్థలములవారు కలరు. మసీదులో విషవాయు కవచములు, ఖాక్సార్ల సైనికదుస్తులు, పారలు, కత్తి దొరకెను. జులై 1 తారీఖున లాహోరులో అదనపు పోలీసులు నియమింపబడుదురు.

* * *

ఉర్దూపత్రికాధిపతి అరెస్టు

ఢిల్లీ, జూన్ 22:—

ఉర్దూ పత్రిక యగు ఇస్లామిస్థాన్ సంపాదకుడు, ప్రచురణ కర్తయగు బషీరుద్దీనుగారిని పోలీసులు క్రిమినల్ లా ఎమెండుమెంటు ఆక్టుక్రింద అరెస్టు చేసిరి. ఖాక్సార్లవిషయమై పత్రికలో ఒక వ్యాసము ప్రకటించినందులకు ఈ అరెస్టు జరిగెను. (అ. ప్రె)

తిరువాన్‌కూరు శాసనసభా సమాప్తము

త్రివాండ్రము, జూన్ 22:—

నేడు తిరువాన్‌కూరు శాసనసభ సమాప్తమయ్యెను. బుణస్థులపహాయబిలు సెలెక్టుకమిటీకి పంపబడియుండెను. కాని కమిటీవారికంటె నికేదిక పంపలేదు. బిల్లువిషయమై యింకా కొంత పన్నియుండుటచే వ్యవధి కావలెనని దివాను చెప్పెను. బిల్లును చర్చించుటకు సభ జులై 13, లేక 14 తారీఖున సమావేశమగును. తరువాతి 4, 5 రోజులకు బడ్జెటు సమావేశము ప్రారంభమగును. (అ. ప్రె.)

ఇటలీతో విమాన యుద్ధము

టొబ్రూకు రేవువై దృష్టి

శత్రుయుద్ధనావ నష్టమైనదా?

లండను, జూను 22:—

రాజవిమానదళ ప్రధాన కార్యాలయమునుండి ఈక్రింది ప్రకటన జారీ చేయబడినది:—

నిన్న రాజవిమానదళచర్యలకు టొబ్రూకు కేంద్రముగా నుండినది. బ్లెన్‌హీంలు ఉదయకాలమున దాడితీసినవి. అతర్వాత, హార్బరులో ఒక పెద్దయుద్ధనావనుండి దట్టముగ పొగ వెలువడుచుండుట కనబడినది. మన విమానములను రెండు ఇటాలియను పోరాట విమానములు అపహరించినవి. కాని, మన బాంబర్లు కలిసి అగ్నిగోళములు కురిపించగా, శత్రువిమానములకు మంచి దెబ్బతగిలి వెళ్లిపోయినవి. అది స్వస్థానమునకు చేరియుండజాలదు, ఈదాడిలో నష్టమెంత కలిగించబడినదో ఇంకా తెలియదు.

తర్వాత మరొక జట్టు బ్లెన్‌హీంలు దాడితీసినవి. మన పోరాట విమానములలో ఒకటి హార్బరుపైన పరిశీలన యాత్ర సాగించుచుండగా, అయిదు శత్రుపోరాట విమానములు దానిని ఎక్కుకొన్నవి. అది ఒక శత్రువిమానమును కూల్చి, మరొకదానికి నష్టము కలిగించినది. మన విమానములు సురక్షితంగా స్వస్థానములకు చేరినవి.

ఎలాలన్, ఎల్గిడ్డిపై తిరిగి జయప్రదంగా దాడితీయబడినది. ఆ రెండుచోట్లకూడ సేలమీదనున్న అనేక విమానములు తగులబడినవి. మనవిమాన మొకటి కనిపించుటలేదు. ఇంకా ఇతర చిన్నమంటలుకూడ రేగినవి.

మాల్టాపై దాడులు

మాల్టాపై నిన్న శత్రువు వరుసగా దాడులు జరిపెను. తొమ్మిదిగంటలలో అయిదుమారులు వేర్వేరుదాడులు జరుపబడినవి. 3 ఒక్కొక్క విమానమును, ఒకటి రెండు విమానములు, మరొకటి పదిహేనుమంది జరిపినవి. ఎవరికి దెబ్బతగులలేదు. నష్టము ఏమీకలుగలేదు.

మకాకావిమానాశ్రయముపై తిరిగి జయప్రదముగా బాంబులు వేయబడినవి. గారిస్సాపై బాంబులను నిన్న శత్రువువేసెను. ఎవరికి దెబ్బతగులలేదు. నష్టమేమీ కలగలేదు."

విల్లెంసూర్డుపై బ్రిటిషువిమానదాడి

నిమిషములో ఎంతోనష్టముకల్గజేయుట

(రూటరు)

లండను, జూను 22:—

విమాన మంత్రివర్గమువారిట్లు తెలుపుచున్నారు:—

నౌకాదళమునకు చెందిన విమానములు కొన్ని కోస్తా విమానములు కొన్ని నిన్న హాలెండులో శత్రువు ఆక్రమించిన రేవైన విల్లెంసూర్డులోని శత్రు నౌకా నిర్మాణస్థానములపైనను, నౌకాదళ సామగ్రి కొట్లపైనను, నూనె కొట్టుపైనను బాంబులు వేసినవి. రెండు శత్రు నావలు ముంచబడినవి.

ఒక శత్రు పోరాట విమానము నాశనము చేయబడినది. మన విమానము ఒకటి కూల్చబడినది.

పైదాడి ఒక నిమిషము కంటె తక్కువ కాలమే జరిగినది. హడ్సను విమానములు సుమారు 5 టన్నులబరువు, నిప్పు బాంబులు వేసినవి. రెండువావలు ముంచబడినవి. ఒకదానికి నష్టముకలిగినది నూనెకొట్టు తగులబెట్టబడినది. నౌకాదళ ఉద్యోగులు నాశనమొనర్చబడినవి. జర్మనుసురఫిరంగి సైనికులపై మరఫిరంగులు ప్రేల్చబడినవి- అని విమానమంత్రివర్గ కరపత్రము తెలుపుచున్నది.

సక్కూరు విచారణసంఘం

సక్కూరు, జూను 22:—

న్యా. వెస్టనుగారిచే జరుపబడుచున్న సక్కూరు విచారణసంఘము సక్కూరులో పోలీసు అధికారులను విచారించిరి. కమిటీవారు కరాచీ వెళ్లి జూను 24 తారీఖున సింధుప్రభుత్వ కార్యదర్శి అనధికారుల సాక్ష్యము గైకొందురు. ఇదివరకు ప్రధానిగానున్న అల్లాబక్షు, ప్రస్తుత మంత్రులు మున్నగువారిసాక్ష్యము గైకొనబడును. (అ. ప్రె.)

విశాఖపట్నం రేవు

నౌకా నిర్మాణస్థానము నేర్పరుచుటకు ఆలోచన

సిమ్లాలో సభ

సిమ్లా, జూన్ 22:—

విశాఖపట్నంలో నౌకానిర్మాణ స్థానము నేర్పరుచు ప్రాజెక్టుకు ఒక స్థలము కొను నిమిత్తమై ఇండియా ప్రభుత్వప్రతినిధులను, సిండియా స్టీమ్ నేవిగేషను కంపెనీ ప్రతినిధులకును యిష్టాగోష్ఠిసభ ఉదయము జరిగెను. సభలో వాణిజ్యసభ్యుడు సర్ ఏ. రామస్వామి మొదలియారు కమ్యూనికేషన్సు సభ్యుడు సర్ ఏ. జి. క్లాగారు, కమ్యూనికేషన్సు శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శి, వాణిజ్యశాఖ అడిషనల్ కార్యదర్శి, జాయింటు సెక్రటరీ, సిండియాకంపెనీ అధ్యక్షుడు వాల్‌చంద్ హీరాచందుగారు, సిండియాకంపెనీ ప్రతినిధి జి. ఎల్. మెహతా, బి. ఎన్ వైస్వే ఏజంటు డంకను, విశాఖపట్నం పోర్టు ట్రస్టు అధికారిలీల్లీగారలుండిరి సో

ఆఫ్ఘనిస్థానము భారతదేశంతో వ్యాపారం

ఇండియాలోని వ్యాపార కంపెనీల ద్వారా సరకులను బేరమాడుట

సిమ్లా (మెయిలు)

కాబూలులో నున్న భారతదేశ వర్తకపు ఏజంటు ద్వారా ఆఫ్ఘనిస్థానములోని కొన్ని వ్యాపారసంస్థలు కొన్నివిధములైన సరకుల కొరకు 1938-39 సం॥లో బేరములాడెను. రేడియో సెట్టులు, త్రాళ్లు, నీటికి తడియని ఉడుపులు, గోనెపట్టాలు మున్నగునవి కలకత్తాలో తయారుచేయబడుచున్నవి. వీనిని తెప్పించుకొనిరి. కలకత్తాలో తయారైన భవన నిర్మాణముల కుపయోగపడుటకు సామానులు, బొంబాయిలో తయారగు సిగరెట్లు, గాజు సామానులు సీసాలు, విల్లుగుడ్డలు, నూలు, సిమెంటు చర్మపు సామానులు యివి తెప్పించుకోబడెను.

కాబూలులో తారురోడ్లు వేయుటకు అట్టి తారు పట్లయి విషయములో ఇండియాలోని ఒక ఆంగ్ల భారత వ్యాపారపు కంపెనీతో లావాదేవీలు జరిగెను.

మోటారు బస్సుల బాడీలను నిర్మించే కంపెనీలతో ఆఫ్ఘనిస్థాను మోటారు కంపెనీ కొంత బేరం జరిపెను. ఆఫ్ఘనుస్థాను తంతిపాలా శాఖా మంత్రి కూడ పైజెప్పిన కంపెనీతో వ్యాపారం జరిపెను. ఇండియాలో తయారగుచున్న బూట్సులు, చెప్పులు, కాగితములు మున్నగు సామానులకు కూడా ఆఫ్ఘనిస్థానములో గిరాకీ కలిగి కొంతమందిరీయాపు జరిగెను. (ఒ. వి.)

లండను మార్కెట్టు

(రూ. పై. కేబుల్)

లండన్, జూన్ 22.—

లండను మార్కెటులో ఈ వారాంతమున పెటిల్మెంటుల వల్ల వ్యాపారము కొద్దిగ తగ్గెను. 650 లక్షల పౌనుల విలువగల బ్రెజరి బిల్లులు అల్లాటు చేయబడెను. రేటు 1 పౌను 4.97 పెన్నీలు చొప్పున యుండెను. నూటికి 60 దర ఖాస్తులు ఆమోదింపబడెను. వాల్‌స్ట్రీటు మార్కెటులు నేటి దినము మూయబడెను.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకపర్వెస్)

లండను మూరకము

లండను, జూన్ 22 —

	తంతెమొద	కడపటిధర	నేటిధర
లండను- న్యూయార్కు		4.02-1/2	4.02-1/2
		టు -4.08 1/8	టు -4.08 1/8
లండను - ప్యారీసుకు		176-1/2	176-1/2
		టు 176 3/4	టు 176-3/4
,, బెర్లినుకు		—	—
,, మాడ్రిడ్		40.00	40 00
,, మాంట్రీల్		4.48/4.47	4.48/4 47
,, ఆమ్స్టర్‌డమ్		—	—
,, బ్రుస్సెల్సుకు		—	—
,, మిలాన్		—	—
,, బరట్‌కు		17.85/17 95	17.75/17.85
,, బొంబాయి (రూ)		1/5-31/32	1/5-31/32
,, బొంబాయికి (వి)		1/6 1/32	1/6-1/32

(వి క్రేతలు)

వేరుసెనగ

(రూటరు) లండను, జూన్ 22. —

కోరమాండల్-తీరపు వేరుసెనగ టన్నుకి	కడపటిధర	నేటిధర
పౌ	16-0-0	16-0-0
	Quoted	Quoted
	16-0-0	16-0-0
	Quoted	Quoted

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 22:—

	కడపటిధర	నేటిధర
జూలై	10.16	10.25
మధ్యరకము పోజను	10 93	11 (2
జూలై (క్రొత్త కంట్రాక్టు)	10 40	1 .50
అక్టోబరు ,, ,,	9 38	Mutilated

(నామకము)

అనిసెనూనె

లండను, జూన్ 22 —

	కడపటిధర	నేటిధర
పొట్టుతీసినది లండన్-హాంబ్రిడ్ వైటు అనిశనూనె	46/-	46/-

లండన్ ధాన్యాదులు

(రూటరు) లండను, జూన్ 22

	టోరియా	కడపటి	నేటిధర
గోధుమ			
చేప్ సీడు	ట 15-2 6	జూన్-జూలై	15 2 6
		Quoted	Quoted

ఆముదపుగింజలు బొంబాయి టన్ను

టన్ను॥	18-2-6	జూన్-జూలై	18-2 6
		Quoted	Quoted

ప్రత్తిగింజలు

ఈజిప్టువ్లనివి	8 2 6	జూన్-జూలై	Not
		Quoted	Quoted

యుద్ధసహాయ కమిటీ

నెల్లూరు

19 తేదిన పురమందిరమున జరిగిన పౌర మహాసభలో క్రిందియుద్ధకమిటీలు యేర్పాటు చేయబడెను. ఈ సభ జిల్లాకలెక్టరావ్వేనము మీద జరిగినది.

జిల్లా కమిటీ

ప్రెసిడెంటు:— ఇ. యం. గాన్ ఐ. సి. యస్. (కలెక్టరు)

కార్యదర్శులు:— శ్రీ జోసఫ్ రెడ్డి (నెల్లూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు) యస్, యం. మాలెకొండారెడ్డి (పబ్లికు ప్రాసిక్యూటరు.)

ట్రెజరర:—ట్రెజరీ డిప్యూటీకలెక్టరు.

డబ్బువసూలుకమిటి:— శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి సి. బి. ఇ. (చేర్మెను), యస్. వి. అరసు, ఆర్. పట్టాభిరామిరెడ్డి, రావుసాహెబ్ ఆర్. రామలింగం శెట్టి, పొన్నలూరు రాఘవరెడ్డి, దువ్వూరు నారాయణరెడ్డి, ఎ. వెంకటరమణారెడ్డి, జిల్లాలోని రెవిన్యూడివిజనల్ ఆఫీసరు, రావుసాహెబ్ పాణకా గోవిందురెడ్డి (కార్యదర్శి).

ప్రచారకమిటి:— రావుబహదూరు ఎ. ఎస్. కృష్ణరావు (చేర్మెను), వి. ఆంజనేయులు, రావుసాహెబు సి. సుబ్బయ్యశెట్టి (కార్యదర్శి), ఎ. పట్టాభిరామయ్య, రావుసాహెబు యం. ఎ. అబ్బాయినాయుడు, రావుసాహెబు ఓ. విశ్వనాథరావు, యస్. వెంకటేశ్వరరావు.

రిక్రూటుమెంటుశాఖ:— మహమ్మద్ రఫీ వుద్దీన్, అహమద్ అన్సారి (చేర్మెను), పి. పున్నయ్య, కెప్టన్ బి. దయానందరావు, జిల్లా లేబరు ఆఫీసరు, నెల్లూరు పోలీసు డిప్యూటి సూపరెంటు (కార్యదర్శి), కందుకూరు పోలీసు డిప్యూటి సూపరెంటు. (స్వ. వి.)

* * *

కర్నూలు

జూన్ 21:—కర్నూలుజిల్లా యుద్ధసహాయ సంఘ గౌరవ కార్యదర్శియగు నవాజిస్ హుసేనుగారు రాష్ట్రసంఘమునకు రూ. 21,000 పంపుచు యీక్రిందివారు యుద్ధసహాయ నిమిత్తం విరాళము లిచ్చినట్లు ప్రకటించుచున్నారు. కే. రామిరెడ్డి-(కోడుమూరు) రూ. 700 చై. సి. రామిరెడ్డి (లాద్దిపల్లె) రూ 150, మహమ్మద్ రెడ్డి-(పర్లా) రూ 50, గోవిందరెడ్డి (వరకూరు) రూ 75, కే. సీతారామిరెడ్డి (గూడూరు) రూ 75, కే. పెద్ద నాగిరెడ్డి-(లద్దగిరి) రూ 150, మురహరి రెడ్డి (మల్లాపురం) రూ 250, వీరరాఘవరెడ్డి (పులిందకొండ) రూ 100, గాండ్లస్వామిరెడ్డి (తాండ్రపాడు) రూ 200, లింగం వెంకట్రామయ్యశెట్టి (పోర్వకల్) రూ 125, వీరారెడ్డి (బొల్లవరం) రూ 50, యస్. వీరారెడ్డి (లోద్దిపల్లె) రూ. 300, అల్లంరాజు కేవయ్య (కర్నూలు) రూ 800, లోకరాజు-(లాద్దిపల్లె) రూ 50, యల్లయ్య (ఉలిందకొండ) రూ 50, రెడ్డి చెన్నారెడ్డి (చుమగొండ్ల) రూ 100

(స్వ వి.)

సభలు

ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసు సంఘ నూతన కార్యనిర్వాహకవర్గము నెన్నుకొనుటకుగాను యీజిల్లా కాంగ్రెసు సంఘ సాధారణ సమావేశము శ్రీకాకుళంలో శ్రీపళ్ళారి వెంకటరావుగారి ఆనుపత్రిలో 7-7-40 తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు జరుగును.

* * *

పత్తెనపల్లి తాలూకా రైతుసంఘ సభ్యుల సాధారణ సమావేశం. ది 30-6-40 వ తేది ఆదివారం ఉదయం 7 గంటలకు క్రోసూరులో బందారు బాలసుబ్బయ్యగారి పత్రమువద్ద గుంటూరు జిల్లా రైతుసంఘ కార్యదర్శిగారైన శ్రీయుత చదలవాడ పిచ్చయ్య చౌదరిగారి అధ్యక్షత క్రింద జరుగును.

భారతదేశ భూసార భూగోళపటము

పురాతన మృత్తికా స్వభావము

సిమ్లా (మెయిలు)

భారతదేశములోని ఏయే ప్రాంతములోని భూసార మెటువంటిదో కనబరచెడి భూగోళపటమొకటి ఇంపీరియలు వ్యవసాయ పరిశోధన మండలివారిచే తయారు చేయబడినది. (1) ఒండ్రుమంటితోకూడినేల (2) గరుకైన ఒండ్రుమంటినేల (3) ఎర్రనేల (4) గరపనేల (5) నల్లరేగడనేల (6) ముదురు నల్లనేల (7) మెత్తనినేల (8) నల్ల ఒండ్రునేల అని 8 రకములుగా భూసారములు విభజింపబడెను.

ఉత్తర హిందూదేశపు నేలలందు సింధునది ఒండ్రునేల, గంగానది ఒండ్రునేల బ్రహ్మపుత్ర ఒండ్రునేల అను మరొక 3 రకములు కూడా విభజింపబడెను.

శీతోష్ణ స్థితులను అనుసరించిన మరొకవ్యాపు తయారు చేయబడెను.

భూసారముల నత్రజనిలోపములను కనుబరచెడి వ్యాపుకూడా తయారు చేయబడెను.

సాగుబడి ప్రాంతములు బంజరుప్రాంతముల లోని భూసారములు పరీక్షింపబడుచున్నవి.

ఈ దేశములోని భూసారములను పరీక్షించి చూడగా అవి పురాతన మృల్లక్షణములు కలదిగా కన్పించుచున్నవి. అవి పరిపక్వమైన సంపూర్ణ పరిణామము పొందినవిగా కన్పించుచున్నది. వర్షపాతమువల్లను, శీతోష్ణములవల్లను, మృత్తికా ఎంత మార్పు చెందవలెనో అంతటి పరిపూర్ణమైన మార్పును పొందిన మృత్తికయే కన్పించుచున్నది. (ఒ. వి.)

ఆంధ్రదేశవార్తలు

బెజవాడ

జూన్ 21:—బెజవాడలో ఆహారపదార్థముల ధరలు విపరీతముగా పెరిగిపోయినందువల్ల కలెక్టరుగారు ధరలనిర్ణయము చేసిరి. ఆప్రకారం వర్తకులు అమ్ముటలేదు. నిన్నటిరోజున ధరల కంట్రోలుకమిటీ బెజవాడ సబుకలెక్టరు మణిగారి అధ్యక్షతను జరిగెను. రావుసాహెబు ఆలపాటి కుటుంబరావుగారు, రావుసాహెబు గొల్లపూడి నరసింహారావుగారు, చైర్‌మెన్ సి. రాజగోపాలాచారిగారు బెజవాడ తహశీలుదారు ఐ. వి. శేషగిరిరావు నాయుడుగారు ధరలనిర్ణయమును గురించి ఇదివరకు చేసిన నిర్ణయమును స్థిరపరిచిరని తెలియుచున్నది. అందు రాజగోపాలాచారిగారు ధరలనిర్ణయములో గవర్నమెంటువారు ఉత్పత్తిదారులకు ధర నిర్ణయములేదనియు, వర్తకులే వారు అమ్ము ధరనిర్ణయించవలెనని పత్రికలలో గలదనియు అటువంటి అభిప్రాయము ఈ ధరల నిర్ణయం బాగులేదనియు అసలుపుత్పత్తి స్థానమందు కూడా ధరనిర్ణయం వుండవలెనని చెప్పిరనియు సబుకలెక్టరుగారు ఈ విషయం గవర్నమెంటు వ్రాసెదనని తెలిపిరనియు తెలియుచున్నది.

* * *

పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెసు ఎన్నికలు సక్రమంగా జరుగలేదని వచ్చిన అర్జీలమీద ఎలక్షన్ ట్రిబ్యునలు శ్రీ బయ్యా సూర్యనారాయణమూర్తి పాలకోడేటి గురుమూర్తిగారలు వచ్చి విచారణపట్టి ఈ రోజుతో పూర్తిచేసిరి. అందు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు మల్లెల శ్రీరామమూర్తిగారు పాణుగుపాటి వెంకటనాగభూషణంగారు డి. బి. యల్. నరసింహారావుగారు, డా॥ కంభంపెట్టు విష్ణువర్ధనరావుగారు డా॥ గోనెళ్ల వేంకటేశ్వర్లుగారు డా॥ గాదిరాజు వెంకటేశ్వరరావుగారు మొదలగు మరికొందరున్నూ ఎలక్షన్ సరిగా జరుగలేదని చెప్పిరి. ఎన్నికోధ్యోగి మరిపిళ్లచిట్టిగారు ఎన్నికలు సక్రమంగానే జరిగిన దని చెప్పిరి. విచారణ ముగించబడెను. (స్వ. వి)

పాలకొండ

జూన్ 21:—స్థానిక గవర్నమెంటు హాస్పటలు డా॥ సి. హెచ్. యస్. నారాయణయల్ యమ్. పి. గారికి విజయనగరము బదిలీ కాబడినందున శ్రీ. జె. యస్. రావునాయుడుగారు పురప్రముఖుల కొందర నాహ్వానించి నేడు అల్పాహారం దొంగి గౌరవించిరి. ఆస్థానమునకు శ్రీ బి. యస్. మూర్తిగారు నియమింపబడిరి.

* * *

పాలకొండ తాలూకా సంకిలి గ్రామంబోర్డు పాఠశాలయందు గ్రామాభివృద్ధి వార సందర్భమున నిన్నటి సాయంకాలము జరిగిన సభకు పార్వతీపురము సబుకలక్టరు శ్రీ. కె. యస్. అనంతరామన్, ఐ. సి. యస్. గారు అధ్యక్షత వహించిరి. శ్రీ ఈతా రామానుజదాసు నాయుడు. యస్. ఆర్. అప్పారావునాయుడు, ఎ. యస్. ప్రకాశరావు మున్నగువారు ఉపన్యసించిరి.

గ్రామములో మద్యనిషేధచట్టమును ప్రవేశపెట్టవలెననియు, గ్రామపంచాయతీ ఏర్పాటు చేయవలెననియును ప్రభుత్వము వారిని కోరుచు, స్వదేశీవస్తువులనే సాధ్యమైనంతవరకు వాడక చేయవలెను వయస్సు మీరిన వారికొరకు రాత్రి బడిగాని, క్లాసుగాని మరిన్ని పుస్తకభాండాగారమున్ను ఏర్పాటు చేయుటకుగా కోరుచు తీర్మానించిరి.

తరువాత అధ్యక్షులుపన్యసించుచు యిదివరలో కంటె యీగ్రామమందు ఆరోగ్యమును అభివృద్ధి పరచినందుకు సంతసమును వెలిపుచ్చి, పిమ్మట యుద్ధ పరిస్థితుల వివరించుచు ప్రభుత్వ శ్రేయమే మన శ్రేయస్సని గుర్తెరిగి అన్నివిధముల సహాయము చేయవలెనని హెచ్చరించిరి. కార్యదర్శియగు శ్రీ. అల్లెన సూర్యప్రకాశరావుగారు అభివందనములను తెల్పిరి.

(స్వ. వి)

నందిగామ

జూన్ 21:—నందిగామతాలూకా పోచంపల్లి గ్రామములో 20-6-40 తేదీ దిగువు బావిలో నొక శవము తేలుచుండగా బయటకు తీయబడినది. గ్రామస్థులందరికి మంచినీటిబావియగుటచే కడు యిబ్బందిపడుచున్నారు. అది ఆగ్రామములోని ఒక తెలుగకులస్థుని శవము అని నిర్ధారణ చేయబడినది. షుమారు 30 సం॥ వయస్సు. కాళ్లు చేతులు కట్టబడి యున్నవని పోలీసువారి దర్యాప్తువలన తెలియుచున్నది

* * *

మొన్నటి దినమున కారుసుబ్బలు క్రమ్మి ఉరుములతో గొప్ప వర్షము కురియు సందర్భమున, నందిగామతాలూకా దబ్బాకుపల్లి గ్రామము సమీపమున పిడుగుపడి ఒక మనిషి మరణించెనని తెలియుచున్నది.

* * * *

కృష్ణా జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు ఈ నెల 18, 19 తారీఖులు నందిగామలో మకాం చేసిరి. బోర్డు హైస్కూలు స్థలము భవనములు చూచిరి. తదితర గ్రామములోని విషయములు చూచుకొనిరి. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు అల్పాహార విందు ప్రెసిడెంటుగారికి స్థానిక జిల్లాబోర్డు మెంబర్లకు యిచ్చిరి. యేకౌంట్లు వెంకటసుబ్బయ్యగారు 19 తేది రాత్రి శ్రీ వారికి విందుజేసిరి. (స్వ. వి)

తెనాలి

జూన్ 21:— తెనాలి తాలూకా కోడితాడిపర్రు అగ్రహారంలో శ్రీ కల్లూరి చంద్రమౌళి ఎం. ఎల్. ఏ. గారి అధ్యక్షతను ఆంధ్రరత్న చెడుగుడు పోటీసందేశములు జరిగినవి. గెల్చినవారికి వెండికప్పులు బహుమతిగా పంచిపెట్టబడెను.

* * *

గత మునిసిపల్ జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసునకు వ్యతిరేకముగా ప్రవర్తించినారని జనాబ్ షేకు ఇమామ్‌సాహెబు (తెనాలి) 2. రావినూరయ్య (గరికపాడు) 3. మహమ్మద్ ఖాన్‌సాహెబు (తెనాలి) 4. కోగంటితాతయ్య (తెనాలి) గార్లపై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు విధించిన అంక్షను తొలగించిరని మంతెన వెంకటరాజు (గుం॥ కాం॥ అధ్యక్షులు) గారు తెలియజేయుచున్నారు.

* * *

తెనాలి రామలింగేశ్వరపేటలో శ్రీ మాసులూరి నాగభూషణంగారి భవనములో విశ్వబ్రాహ్మణ వితంతువివాహము జరిగినది. వరుడు శ్రీరాంపేరయాచారి, 25 సంవత్సరములు. వధువు జిడుసు ఈశ్వరమ్మ 18 సంవత్సరములు వివాహము వేదోక్తముగా జరుపబడినది.

తెనాలితాలూకా చిలుమూరు గ్రామంలో నెల్లూరు వాస్తవ్యుడు రెడ్డినూచ రంగయ్య అను వాడు 16-6-40 వ తేదీ రాత్రి యెవరిచేతనో కత్తులతో పొడుచబడి చంపబడెను. యీ సందర్భములో 1. నారా వెంకటరాయుడు 2. చిట్టిబోయిన సుబ్బడు అను వారిని పోలీసువారు అరెస్టుజేసి తెనాలి సబ్‌జైలులో నుంచిరి. కేసు దర్యాప్తు గావించుచున్నారు.

తెనాలిలో కాంగ్రెసు సోషలిష్టుపార్టీ సభ్యులు 1. ఆరవేటి రామయ్య 2 కాకమాను సుబ్బారావుగార్లపై తెనాలి డిప్యూటీ కలెక్టరు గాదివద్ద పోలీసువారిచే దాఖలు జేయబడిన కేసులో కాకమాను సుబ్బారావుగారు కనుపించనందున సదరు కేసును విడదీసి 1. ఆరవేటి రామయ్యగారిని విచారించుటకై ఈనెల 27 వ తేదీని పెదపూడి మకాములో విచారించుటకు వాయిదా వేయబడినది. రామయ్యగారి తరపున ప్రతివాదమొనర్చుటకు గుంటూరునుండి యస్. వి. యల్. నరసింహంపంతులు బి యె. బి. యల్. గారు వచ్చిరి. (స్వ. వి.)

కుప్పం

జూన్ 21:—1940 సం॥ జూన్ 19 తేది బుధవారం సాయంకాలం 6-30 గంటలకు కుప్పం శ్రీ ఎ. పి. వజ్రవేలుశెట్టిగారి గృహములో శ్రీ డి. రామబ్రహ్మంగారి అధ్యక్షతను కుప్పంతాలూకా కాంగ్రెసుసంఘ సమావేశము జరిగి ఆంధ్రరాష్ట్ర కిసాను సంఘాధ్యక్షులు, శాసనసభ్యులైన శ్రీ పి. కామసుందరరావుగారి ఆకాలమృతికై విచారించుచు, సానుభూతి తీర్మానమును గావించిరి. (స్వ. వి.)

పెనుకొండ

జూను 21:—ఈనెల 8 వ తేదీ యీ తాలూకాకు చేరిన కొత్తకోటగ్రామమున కూచు వెంకటరామన్న వెంకటశెట్టి శివయ్య వగైరాలు వారి పట్టాభూమిని పంచుకొను విషయమున సదరు పట్టాభూమికి చెందిన యొక స్త్రీ అడ్డుగాగా ఆస్త్రీని బాకుతో పొడిచిచంపిరను, నేరముపై పామిడి పోలీసువారు, వారిని అరెస్టు చేసివారు. యింకను దర్యాప్తు జరుగుచున్నది.

ఈ డివిజన్ పోలీసు డెప్యూటీ సూపరింటెండెంటు రావుసాహేబు శ్రీ డి. గోపాలయ్యగారిని బళ్ళారిజిల్లా హొస్పేటడివిజన్‌కు మార్చినందున, వారిస్థానమునకు, కదిరిలో సర్కిల్ యిన్‌స్పెక్టరు పనిని నేర్చుకొనుచున్న శ్రీ జె. లెఫరేగారిని వేసినారు. వీరు యిక్కడ చార్జీ పుచ్చుకొనిరి.

* * *

స్థానిక న్యాయవాదులగు శ్రీ బేగూరు సుందూరావుగారి తండ్రి బేగూరు శ్రీనివాసరావు నిన్నటి దినము సా॥ 4 గం. తమ 75 వ సంవత్సరమపదమొందిరని తెల్పుటకు చింతిల్లుచున్నాను. వీరు సబ్ మేజిస్ట్రేటుగా నుండి సుమారు 10 సం॥లు ఫించన్ తీసుకొనిరి. (స్వ. వి)

ప్రొద్దుటూరు

జూన్ 21:— నిన్నటిదినము సాయంత్రము కడపజిల్లా కలెక్టరు శ్రీ టి. శివశంకరు ఐ. సి. యస్. గారు, "దేవీసినిమా" ప్రదర్శనశాల యొక్క ప్రారంభోత్సవము జరిపిరి. ఈయూరి చేర్మెన్ శ్రీ కె సుబ్బయ్యశెట్టిగారు మద్యనిషేధము ప్రవేశం పెట్టబడిన తర్వాత, తాగుట కలవడినవారికి వినోదమును సమకూర్చు నుద్దేశముతో నొక సినీమాహాలును నిర్మించి దానిని ప్రారంభింపుమని శ్రీ కలెక్టరువారిని ప్రార్థించిరి. శ్రీ కలెక్టరువారు మద్యపాన నిషేధము విషయమై యిప్పటి ప్రభుత్వమువారు మిక్కిలి పట్టుదలతో నున్నారనియు, దొంగసారాయి కాచినవారని, దొంగతనముగా త్రాగువారిని కఠినముగా శిక్షించునట్లు త్రుంపులు గావింపబడినవనియు తెలియజేసిరి. ఆ చట్టము మిక్కిలి జయప్రదముగా నిర్వహించుట కిట్టి ప్రదర్శనశాలలు తోడ్పడును. తాగుడు వేళల మరొక విషయమందు బుద్ధి ప్రవేశించిన త్రాగుడు మానుటకు తోడ్పడును. యుద్ధము విషయమై యిట్లు ప్రసంగించిరి.

ప్రకృతము యుద్ధములో కొన్ని ప్రదేశములందు జర్మనులు గెల్చుపొందిరనివిని ప్రజలధైర్యపడి బ్యాంకులలోనుండి ద్రవ్యము వాపసు తీసికొనుచున్నారు. ఇది మిక్కిలి అప్పు అభిప్రాయము నెపోలియనంతటివాడు బ్రిటను జయించలేకపోయెను. ఇక హిట్లరెన్నటికిని జయింపజాలడు. బ్రిటిషువారు జయమొందువరకు పోరాడుదురు. ప్రజలు భీతిజెందవలసిన అవసరము లేదని నొక్కి చెప్పిరి. (స్వ. వి.)

అనంతపురము

జూను 21:—జిల్లా యుద్ధకమిటీ ఏర్పాటు చేయుటకుగాను నిన్న కలెక్టరు శ్రీ టి. భాస్కరరావు ఐ. సి. యస్. గారు కలెక్టరాఫీసులో ఒకసభ సమావేశపరచిరి. జిల్లాలోని వివిధశాఖల ఉద్యోగులును పౌర ప్రముఖులు కొందరును సమావేశమునకు హాజరైరి. వార్ కమిటీ ఉద్దేశములను దానిని స్థాపించవలసిన అవశ్యకతను గురించియు కలెక్టరుగారు విశదపరచిన తర్వాత జిల్లాపోలీసు సూపరింటెండెంటుగారి ప్రతిపాదనపై కలెక్టరుగారి అధ్యక్షతను కమిటీ ఏర్పాటుచేయబడెను. కమిటీకి నలుబదియైదుమంది సభ్యులు ఎన్నుకోబడిరి. శ్రీ పి. వి. నరసింహరాజుగారు సంఘ కార్యదర్శిగా నియమింపబడిరి.

తర్వాత 1. ప్రచారక ఉపసంఘము, 2. రెక్రూటుమెంటు ఉపసంఘము, 3. ఆర్థికోపసంఘము అను మూడు ఉపసంఘములు ఏర్పాటు చేయబడెను. ప్రచారకసంఘమునకు శ్రీ పి. బయప్పరెడ్డి బారట్లాగారి అధ్యక్షతను పదిమంది సభ్యులను రెక్రూటుమెంటు సంఘమున శ్రీ ఎ. కొండప్ప బి. యె. బి. యల్. గారితో ఏడ్గురు సభ్యులందురు. ఆర్థికోపసంఘమున అడ్వకేటుశ్రీ యస్. శ్రీనివాసులుగారు అధ్యక్షులుగా 12మంది సభ్యులుందురు. అవసరమును బట్టి పైసంఘమున ఎక్కువమంది సభ్యులను చేర్చుకొనుటకు అధికార మివ్వబడెను.

సమావేశానంతరమున ప్రకృత యుద్ధతీవ్రతను విశదీకరించి ప్రజలు ప్రభుత్వమునకన్ని విధములా సాయపడవలెనని కలెక్టరుగారు కోరిరి.

(స్వ. వి.)

* * *

ఆంధ్రరాష్ట్ర క్రైస్తవసంఘ సమావేశము ఈ నెల 29 వ తేది సంధ్యాలలో జరుగు సమయమున సంధ్యాలు క్రైస్తవులుకూడ సమావేశమగుదురని తెలియుచున్నది. (స్వ. వి.)

ఆదవాని

జూను 20:—ఆదవాని పురప్రముఖులలో నొకరగు శ్రీ చొక్కాపనల్లి కృష్ణరావుగారి (చొక్కాపల్లి జాగీర్‌దార్) కొమార్తెయగు, శ్రీమతి "సరోజాబాయి" ని శ్రీ యం. వాసుదేవరావుగారి (మిట్టాదాన్ జక్క సముద్రం) కొమారుడగు శ్రీ "భీమరావుగారికిచ్చి వివాహము కడువైభవముగా జేసిరి.

* * *

ఈ గ్రామమున వార్పనపల్లి గ్రామవాస్తవ్యులగు శ్రీ డాక్టరు బి. నరసింగరావు యం. బి. బి. యస్. గారు మొన్నటిరోజున ఆస్పత్రిని ప్రారంభించిరి. ప్రారంభోత్సవమునకు పురప్రముఖులు అనేకులు వచ్చియుండిరి. (స్వ. వి.)

రాజమహేంద్రవరము

జూను 21:— నిన్న సాయంకాలము, రాజమండ్రిలో ఆపరేటివ్ స్టోర్సులబ్యాంకులో శ్రీ రావ్ బహద్దరు అవసరాల రామారావుగారి అధ్యక్షతక్రింద రాజమహేంద్రవర పౌరులసభజరిగెను. అందు మూడు ముఖ్యమగు తీర్మానములు ఆమోదింపబడెను. మాతృభాషలో విద్యగరువవలెనని నిర్బంధనము జయముగాంచవలెనన్న ఆంధ్రదేశమందలి విద్యాసంస్థలలో అందు ముఖ్యముగా ఉన్నత పాఠశాలలలో ట్రయినింగు సంస్థలలో, తెలుగులో పాఠములు చెప్పగలవారినే ఉపాధ్యాయులుగను ఆచార్యులుగను నియమింపవలెననియు, మాతృభాషలో విద్యగరువవలెనని విధానము రాజధానిలోని హైస్కూళ్లలో అమలులోనున్నందునను రాజమండ్రి ట్రయినింగుకాలేజి లెక్చరరులు ఆ కాలేజికి సంబంధించిన హైస్కూలు, విద్యార్థులకు పాఠములు చెప్పవలసియున్నందునను ఆకాలేజిలో ఫిజిక్సు లెక్చరరు పదవి ఖాళీగానున్నందునను పోస్టుఖాయపుపోస్టు అగుటచేతను, ఆపదవికి తెలుగులో పదార్థవిజ్ఞానశాస్త్రమును చెప్పగలవారినే నియమించవలసినదనియు తెలుగుబాగా వచ్చిన వారినే జిల్లా విద్యాశాఖాధికారులుగా తెలుగు జిల్లాలలో నియమింపవలెననియు దొరతనము వారిని కోరుచు సభవారు ఏకగ్రీవముగా తీర్మానించిరి. (స్వ. వి.)

చీరాల

జూను 21:—డిఫెన్సు ఆఫ్ ఇండియా ఆక్టు క్రింద యిటీవల శిక్షింపబడి రాజమండ్రి జయిలులో శిక్ష అనుభవించుచున్న శ్రీయుత వావిలాల గోపాలకృష్ణయ్య (పత్తేపల్లి) లోకనాథం సారథి కాశేశ్వరరావుగార్లును నేటిదినం ఉదయం వాల్టేరు ప్యాసింజరులో రాజమండ్రినుండి రాయపెట్లూరు జయిలుకు తీసుకొనిపోబడిరి. పైవారందరు ఆరోగ్యముగను, సంతోషముగ యున్నారని అదేరైలులో ప్రయాణముచేసివచ్చిన ఒక మిత్రునివలన తెలియుచున్నది. (స్వ. వి.)

తాడేపల్లి గూడెం

పశ్చిమ గోదావరి జిల్లా యుద్ధసంఘమునకు ఈ స్థానమునుండి యద్దనపూడి వెంకటరత్నం, బొండాపల్లి అయోధ్యరామయ్య, సుణ్ణంబుల్లి రామారావు, శిరిగినీడి సుబ్బారాయుడుగార్లు తీసుకొనబడిరి. (స్వ వి.)

పెద్దాపురం

జూను 19:—నేటి వుదయం 9-30 గంటలకు పెద్దాపురం సత్రం బంగాళాలో శ్రీ తోట రామస్వామి (యెన్నికపుకోళ్ళి) గారిచే పట్టణ కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గ యెన్నికలు జరిగినవి. శ్రీ బొమ్మన సుల్లికార్జునుడుగారు అధ్యక్షులుగను, శ్రీ గొల్ల వీర్రాజుగారు కార్యదర్శిగను, శ్రీ బి సుబ్రహ్మణ్యం, తాళ్లూరి వెంకటరాజు, దర్భా రామబ్రహ్మం, చల్లా అప్పారావు, శ్రీమతి జి. సూరమ్మగార్లు కార్య నిర్వాహక సభ్యులుగను ఎన్నుకోబడిరి. (2) మరియు సదరు కాంగ్రెస్ కమిటీ సత్యాగ్రహ కమిటీగా మార్చుచు తీర్మానించ బడినది. (ఒ. వి.)

అ॥ భా॥ అనువంశిక ఆయుర్వేద యునానీ వైద్యసభ

ఆరవసమావేశము

శ్రీ తెల్లాకుల జాలయ్యశ్రేష్ఠిగారి స్వాగతవాక్యములు

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, జూన్ 2:—

నేడు ఏకా దండయ్య పంతులుగారి హాలులో అఖిలభారత అనువంశిక ఆయుర్వేద యూనానీ వైద్యమహాసభ ఆరవసమావేశము జరిగెను. వివిధ ప్రాంతములనుండి షుమారు రెండువందల ప్రతినిధులు వచ్చిరి. శ్రీయుతులు వైద్యరాజ సుందరలాల్ యస్, జోషీగారు అధ్యక్షత వహించిరి. సభకు విచ్చేసినవారిలో ముఖ్యులు, ఆచార్యా ఆర్. సామే, యం. డి, త్రివేంద్రం, డాక్టరు ప్రతాప్‌కుమార్ బొంబాయి, హెచ్. నరసింహశాస్త్రిగారు బెంగుళూరు, కొండా వెంకటప్పయ్య పంతులు, రావుసాహెబు, జి. ఆంజనేయులు చౌదరీ, ప్రొఫెసరు డి. రంగాచార్లుగార్లు. అధ్యక్షులను, ఆహ్వానసంఘాధ్యక్షులైన తెల్లాకుల జాలయ్యగారిని సభా ప్రారంభకులైన మహాబూబ్ ఆలీబేగ్‌గారిని బ్యాండు మేళవాయిద్యములతో ఊరేగించి సభామందిరమునకు తీసికొనివచ్చిరి. ప్రార్థనానంతరం జి. ఆర్. దాసుగారు శక్రటరి రిపోర్టును చదివిరి.

ఆహ్వాన సంఘాధ్యక్షుని ప్రసంగము

అనంతరం శ్రీ తెల్లాకుల జాలయ్యగారు ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసమునందు ఆయుర్వేద ప్రాశస్త్యమును వివరించి ఇట్లు నుడివిరి.

తొలుత నీ సంఘము శ్రీ గుంటూరు నగరమునందే యవతరించియే యితర వైద్యసంఘములు సర్వసామాన్యముగా చేయజాలని కృత్యములు సునాయాసముగా జేసి యిచ్చటనే యొకవత్సర కాలమును గడపి క్రమక్రమముగా బందరు, హంపి, ఎలమంచిల్లి, బెంగుళూరు నీటీలుయందు అల్లారుముద్దుగా నాదరింపబడి వర్ధనంతులనంది పండితే, పామరుల మెప్పునకు పాత్రమై పెంపొంది ఆయుర్వేద సార్వస్వతమును సర్వతోముఖముగా వ్యాపింపజేయుట కనేక శాఖలనంది జనసామాన్య దృష్టిని వాకర్షించుట మన యెల్లరకు నే డపూర్వ సంతోషమును గల్గింపజాలినదై యున్నది. అందుచేతనే మన అనువంశికాయుర్వేద యూనానీ వైద్యసమాజమువారు ఎంతయో కష్టపడి యీనాటి ఆరవవార్షిక మహోత్సవ ముత్సుకతో జేయ సమకట్టి యీ గుంటూరు నగరమునకు

ఆంధ్రపత్రిక

1940 సం॥ జూన్ 23 తేది ఆదివారము

ఇండియా ప్రభుత్వచట్ట అవసర సవరణ

ఫ్రెంచి ప్రజలకు బ్రిటిషు ప్రధాని విజ్ఞప్తి

ఆయుధములు తయారు

అధికపరుచు కార్యక్రమం

టెక్నికల్ అర్హతలు గలవారికి పనికి అవకాశము

యుద్ధసహాయ వాగ్దానములు

సిమ్లా, జూను 22:—

సైన్య విస్తరణమున కనుగుణముగ మందుసుండ్లు తుపాకులు మొదలగు ఆయుధముల తయారు ఎక్కువ చేయుట అవసరము గనుక అందుకు ఒక కార్యక్రమమును తయారు చేయుచున్నట్లు తెలియచున్నది. ఈ కార్యక్రమ వివరములను ఇంకను బయట పెట్టలేదు గాని ఆయుధకర్మాగారములలోను, తాత్కాలికముగా ఆయుధముల తయారుకు వినియోగింపబడుచున్న సాధారణ ఫ్యాక్టరీలలోను టెక్నికల్ అర్హతలు గల వారికి చాలమందికి పని దొరకును. ఇట్టి వారిని చాలామందిని ఇతర ఫ్యాక్టరీలు తమ పనిలోనుండి విడుదల చేసి, ఈ కర్మాగారములలో పని చేయుటకు క్షేపంపునని ప్రభుత్వంవా రాశించుచున్నారు.

బీహారు గవర్నరు ప్రసంగం

బీహారు రాష్ట్ర యుద్ధ కమిటీ నియామకముగాను ఏర్పాటు చేసిన సమావేశములో గవర్నరు స్టూవర్టు గారిట్లుపన్యసించిరి:—

"జర్మను పరాక్రమము మూలంగా ప్రపంచ వాగిరకతి విధ్వంస మగునని భయ ముగలుగుచున్న ఈ సమయమున, మిత్రమండలి పోరాడుచున్న ఆదర్శము పట్ల సానుభూతియు, సహాయ వాగ్దానములును, ప్రతి నగరములోని ప్రజల దగ్గరనుండియు అవిచ్ఛిన్నముగ లభించుట ధైర్య కారణముగా నున్నది. ఈ వాగ్దానములకు వినియోగము కల్పించుటకొరకే, ప్రతి రాష్ట్రములోను ఒక యుద్ధ కమిటీని నియమించవలెనని వైస్రాయిగా నాదేశించిరి. జిల్లాలలో యుద్ధ కమిటీలను నియమించవలసినదని జిల్లా అధికారులకు తెలియజేసితిని. ఈ సమావేశములో నియమితమగు రాష్ట్ర యుద్ధ కమిటీ, జిల్లా కమిటీలకు సలహా లిచ్చుచు అవి చేయు పనులను ఒకపంథాలో నడిపించుచుండును.

యుద్ధ సహాయమును ప్రోత్సహించుట, అందుకు తగిన వాతావరణమును పరిస్థితులను కల్పించుట ఇవి రాష్ట్ర యుద్ధ కమిటీ చేయవలసిన పనులు. అనుభవమును బట్టి అవసరమును బట్టి ఈ కమిటీ ఇతర కార్యములను గూడ కొనబూనవలసి వచ్చును. ఈ కమిటీలో అన్ని పార్టీల ప్రతినిధులు డవలెను. ఏ పార్టీగాని ఏ సంఘముగాని ఈ కమిటీలో పాల్గొనుటకు ఎప్పుడు పట్టిన అప్పుడు నిశ్చయించుకొనవచ్చును.

సైన్యవిస్తరణమునకు చాలా డబ్బు అవసరము. ఈడబ్బు ఋణము రూపంగానో చందాల రూపంగానో, ప్రజలు ప్రభుత్వమునకు అందజేయవలసి యున్నది."

గవర్నరుగారి ఉపన్యాసానంతరము 30 మంది సభ్యులతో యుద్ధకమిటీనిర్మింపబడెను. ఈసభ్యులలో దర్భాంగా మహారాజాధిరాజు గారొకరు.

బెంగాలు గవర్నరు వైస్రాయిని చూడబోవుట

కలకత్తా, జూన్ 22:—

బెంగాలు రాష్ట్ర యుద్ధప్రయత్నమును వివరించి, సంప్రతింపులు జరుపుటకు గవర్నరుగారు వైస్రాయిస్థానకు పోవుచున్నారు. నేటిరాత్రి సిమ్లాకు బయలు దేరిరి.

కలకత్తా, జూన్ 22:—

కలకత్తా యుద్ధకమిటీలో ముస్లిములీగు సభ్యుడగు తాను చేరజాలమని బెంగాలు శాసనసభ్యులగు ఇస్ఫానీగారు ప్రకటించిరి.

బులంధహర్, జూన్ 22:—

జిల్లాయుద్ధకమిటీనిర్మింపబడినది. బులంధహర్ మ్యునిసిపాలిటీవారు యుద్ధనిధికి 5 వేలు చందా ఇచ్చిరి.

జబ్బల్పూరు, జూన్ 22:—

జబ్బల్పూరుజిల్లా యుద్ధకమిటీ ఇష్టాగోష్ఠి సమావేశములో డిప్యూటీ కమిషనరు పీబర్సనుగారును బ్రిగేడియర్ ఎ. జి. హిండ్ గారును యుద్ధనిధికి తులను వివరించిరి. జబ్బల్పూరు జిల్లాలో యుద్ధనిధికి ఇంతవరకు 11 వేల రూపాయలు వసూలైనవి.

అహ్మదాబాదు, జూను 22:—

అహ్మదాబాదుజిల్లా యుద్ధకమిటీని వందమంది సభ్యులతో నేడు నిర్మించిరి కలెక్టరుగా రధ్యక్షులుగా నుందురు. ప్రచారమును కొక సబుకమిటీ, డబ్బువసూళ్లకొక కమిటీ నియమింపబడెను. ముస్లిం లీగు కాంగ్రెసు పార్టీలు కమిటీలో పాల్గొనవందుకు కలెక్టరుగారు విచారము తెలిపిరి.

శ్రీ సుభాష్‌బోసుగారు

జిన్నా, సవర్కరుగారలతో సంభాషణ

బొంబాయి, జూను 22:—

నేడుఉదయము బొంబాయి రాగానే శ్రీ సుభాష్‌చంద్రబోసుగారు జిన్నాగారి యింటికి వెళ్లి రెండుగంటలసేపు ఆయనతో మాట్లాడెను.

లీగుకును ఫార్వర్డు బ్లాకునకు పరస్పరపహకార భావ మేర్పరుచుటకు బోసుగారు జిన్నాతో మాట్లాడిరని తెలియుచున్నది. ఇరువురును నిష్కపటముగా తమ యభిప్రాయములను తెలిపిరని తెలియుచున్నది. (యు. ప్రె.)

* * *

సవర్కరుగారితో సంభాషణ

బొంబాయి, జూను 22:—

శ్రీ సుభాష్‌బోసుగారు ఉదయము అ. భా. హిందూమహాసభాధ్యక్షుడగు వి. డి. సవర్కరు గాయింటికివెళ్లి మాటలాడిరి. ప్రస్తుత రాజకీయ స్థితిగతులు దీర్ఘముగా చర్చింపబడెనని తెలియుచున్నది. (అ. ప్రె.)

మౌలానా అజదు

ఢిల్లీ చేరుట

న్యూఢిల్లీ, జూను 23:—

కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాంఆజదుగారును, అపజలీగారును నేడు ఢిల్లీ చేరిరి. వారిక్కడ ఉండగా కాంగ్రెసువారితో సంప్రతించి కాంగ్రెసు యెన్నికతిగాదాను పరిష్కరించెదరు.

ఇదివరకు అనుకున్న ప్రకారము ఆజదుగారు యీ సాయంత్రమే సెయినిటాలుకు బయలుదేరి వెళ్లవలసినది. కాని, యింకొకరోజు యిక్కడనే ఉండవచ్చును. (అ. ప్రె)

పిసావరు, జూను 22:—

సరిహద్దురాష్ట్ర ప్రభుత్వప్రకటనలో ఇట్లున్నది:- "రాష్ట్రములో సంచారముచేసి వివిధ జిల్లాల యుద్ధకమిటీలతో, అవి చేయవలసిన పనులను గురించి సంప్రతింపులు జరుపుదును. జిల్లా యుద్ధకమిటీల అధికారముక్రింద పనిచేయు తహసీల్ కమిటీలను సబ్‌డివిజను అధికారుల అధ్యక్షతను ఏర్పాటుచేయవలెనని నిశ్చయమైనది. ఈ తహసీలు కమిటీలు తహసీలులో అన్ని చోట్లను అబద్ధపుప్రచారములను బయటపెట్టి నిజ విషయములను బోధించుటకు యుద్ధసహాయము ప్రోత్సహించుటకు తగిన సిబ్బందిని నియమించి పని జరుపవలెను. పిసావరునగర విమానదాడి రక్షణ కార్యములు వేరొకకమిటీకి ఒప్పగింపబడినవి.

ట్రివాండ్రము, జూన్ 22:—

సివిక్ గార్డులు ఇతర వాలంటీరు సంస్థల నియామకము, చందాలవసూళ్లు మొదలగు యుద్ధ సహాయకార్యములను గురించి చర్చించుటకు 25 వ తేదిని పురప్రముఖులను సమావేశపరచనున్నారు. దివాన్ సి. పి. రామస్వామయ్యరుగారు అధ్యక్షత వహింతురు.

చందాలవసూలుకు కమిటీ

బొంబాయి, జూన్ 22:—

దానపూర్వకముగ ప్రజలిచ్చు మొత్తములను వసూలు చేయుటకు హెచ్. పి. మోడీగారి అధ్యక్షతను వార్ గిఫ్టుకమిటీ ఏర్పడినది.

డార్జిలింగు జూను 22:—

నావికదళములు, విమానదళములు భూమిమీద పోరు సైన్యము, హెచ్చించుటకు పెద్ద ఎత్తున చర్యలు తీసికొనవలెనియు, ప్రజలు యుద్ధమునకు గాను సర్వస్వము సమర్పింపవలెననియు, వివిధ పార్టీలు విభేదములను విస్మరించి దేశరక్షణ ప్రయత్నములలో పాల్గొనవలెననియు డార్జిలింగు డెప్యూటీ కమిషనరు అధ్యక్షతను జరిగిన బహిరంగసమావేశములో తీర్మానింపబడెను.

రాజపుత్రులకు విజ్ఞప్తి

లాహోరు, జూను 23:—

పంజాబు, ఢిల్లీ రాజపుత్రసభ కధ్యక్షులగు భాగారాజాగారు రాజపుత్రులు యుద్ధసహాయ మొనరించి ప్రజాస్వామిక ప్రభుత్వ పద్ధతులు నాశనము కాకుండ కాపాడవలెననియు, ధనసంకటముతో ఆగక సైన్యములో చేరవలెననియు ప్రబోధించుచు ఒక ప్రకటన గావించిరి. ధైర్య సాహసములను ఈ తరుణమున కనబరుపవలెనని విజ్ఞప్తించుచున్నారు.

సనాతనుల వాగ్దానం

కలకత్తా, జూన్ 22—

అఖిలభారత వర్ణాశ్రమ స్వరాజ్య సంఘాధ్యక్షులగు వైద్య నాథబజోరియాగారు వైస్రాయిగారికిట్లు తెలియజేసిరి:-

"సనాతన లెప్పుడు భేదములాడు స్వభావము కనబరుపలేదు. యుద్ధములో సహాయము చేయుటకు సన్నద్ధముగా నున్నారు.

మతిసాంఘిక విషయములలో జోక్యము కలిగించుకొనము- అని విక్టోరియామహారాణి చేసిన వాగ్దానమును అనుసరించు నిశ్చయమును వైస్రాయిగారు నెల్లడించవలెనని మాత్రమే మాకోరిక. ఇకనైన ఆలస్యము లేకుండ, ప్రజలకు సైనిక శిక్షణ యొసగవలెను."

బజోరియాగారును, మధురవాస్తవ్యులగు నరేశయ్యగారును తమయుద్ధసేవాసంసిద్ధతను ప్రత్యేకముగా తెలియబరిచిరి.

స్త్రీల కాంగ్రెస్ సేవ

స్త్రీశాఖ కార్యదర్శిని ప్రణాళిక

కాంగ్రెసు సంఘములకు శ్రీమతి పొణక కనకమ్మగారి విజ్ఞప్తి

ఏనాటినుండో ఆశించిన సంకల్పం, ఎందరో కాంగ్రెసు పెద్దలను ప్రతిఘటించిన ఉద్యమం, తుచకు, అ. భా. కాంగ్రెసుసంఘమువారిబల్లనే సఫలమై స్త్రీలశాఖను ఏర్పాటుచేయించింది. అందుకు మా హృదయపూర్వక ధన్యవాదాలు. సుమారు ఒకటిన్నరదినముండి నిరంతరాయంగా, అ. భా. కాంగ్రెసు కార్యదర్శిత్వాన్ని జ్ఞాపకీయంగా నిర్వహిస్తున్న శ్రీ ఆచార్య కృపాలనీగారి కొమార్తె శ్రీమతి సుచితా కృపాలినీ, ఈ స్త్రీశాఖ యాజమాన్యాన్ని వహించి కార్యదర్శిని కావడం, మరీ శుభావహం. ఇది భావివిజయానికి, శ్రేయస్సుకు సూచన. ఇందుకు పురుషులు మా అభినందనాలు. అ. భా. కాం. స్త్రీశాఖ వారి ప్రణాళిక, అందులో మాకు కొంత పూర్వ సంబంధం. ఆపైన కాంగ్రెసు సంఘాల సర్క్యులర్లు మే మీ హెచ్చరిక చేయడానికి పురికొల్పినవి.

శ్రీమతి సుచితా కృపాలినీగారి ప్రణాళిక చాలా శ్రేష్ఠంగా సుసమగ్రంగా ఉన్నది. "జాతీయోద్యమంలో భారత స్త్రీలు నిర్వహించిన చరిత్రరూపంగా ప్రకటించుటకు కొందరు చేసిన సూచనల ననుసరించి రెండవ ప్రశ్నావళి తయారు కావుచున్నది." అని అందులో ఉన్నది. ఇది చాల యుక్తముగా ఉన్నది. ఈసందర్భంలో ఒక ముఖ్యవిషయం గట్టిగ చెప్పవలసిఉన్నది. "సత్యాగ్రహోద్యమములోను అంతకు ముందుకూడ, కాంగ్రెసు ఉద్యమంలో పాల్గొని ధన్యలైన స్త్రీల కాంగ్రెసు చరిత్ర అత్యవసరం- అని అది శాశ్వతంగా ఉండేటట్టు సమగ్రమైన యథార్థచరిత్ర ఉత్కృష్టంగా వ్రాయాలని, "తీవ్రమైన ఆశయంతో, కొన్ని సంవత్సరాలక్రితం రెండుమూడు వ్యాసాలు కాంగ్రెసు సంఘాలను, అభిమాన సంస్థలను వ్యక్తులను అందరిని కోరుతూ విజ్ఞప్తులు చేశాము. ఇది ఎంత ప్రాముఖ్యవిషయమైనా, అభిమానులైన ఏ పదిమందిమ్యక్తులో తప్ప, మొత్తమీద ఈఉద్యమానికి, శ్రద్ధ గౌరవం చూపి తోడ్పడి ప్రోత్సహించినవారు లేకపోయారు. అయినా, ఆంధ్రదేశంలో ఈకోరిక ఎప్పటికైనా నెరవేరక పోతుందా! అనేఆశతో హృదయంలోఉన్న ఉత్సాహం, భక్తి, ఆంతర్గతంగానే సమాధించుకొని అప్పటికి మానమే కర్తవ్యంగా ఊరుకోవలసివచ్చింది. తత్ఫలితంగా ఇప్పుడీ ప్రకటన చూచేసరికి ఎంతో ఆనందమైనది. పట్టుపట్టినది ఆల్ ఇండియా కాంగ్రెసు శక్తటరీకూడుకుర. ఆజ్ఞ ఇచ్చినది ఆల్ ఇండియా కాంగ్రెసు అంశే మహాత్మజీ ఆజ్ఞ. ఇక సంకల్పసిద్ధి కాకేమి? స్త్రీలశాఖ విడిదీస్తేగాని, ఈరోజుల్లో తగినంతపని జరుగదని, కాంగ్రెసు, మహాత్మకీకూడ ఇప్పటికి నిశ్చయించారు. ఆ ప్రయత్నం అమోఘంగానే విజయవంతం అవుతుంది. కాని ఆంధ్రమహిళలకు ఒక విన్నపం చేయాలి. ఇదివరకుపలె వినీ వినిపించుకోనుండా ఇప్పుడు ఊరుకోవడానికి వీలులేదు. వాయిదా ఇంచుమించుగా సైనా అ. భా. కాం. వారికి జవాబు ఇచ్చితీరాలి. స్త్రీలసేవ, చరిత్రలు సేకరించి పంపాలి. ప్రావిన్షియల్ స్త్రీలశాఖకూడ ఏర్పడిందిట. కాని వ్యక్తిగతంగా గాని, సంఘాల ద్వారాగాని, వారే మీ ప్రత్యేకశ్రద్ధతో, ప్రోత్సాహకరంగా పనిచేస్తున్నట్లు తోచదు. 15 తేదికి ప్రశ్నావళి పంపవలసిన గడువు పూర్తి అయితే జిల్లాకాంగ్రెసు సంఘంవారిలో ఒకరికి 20 తేదీకి ఈ విజ్ఞప్తి వచ్చింది. ప్రో॥ స్త్రీలసంఘంవా రేమిచేసింది తెలియదు. ఒక విశిష్టమైన, సమగ్రమైన చరిత్ర వెలువడవలసిన పరిస్థితిరుణంలో, తగినశక్తి, సామర్థ్యాలు, బాధ్యతతలిగి స్వచ్ఛంగా సంపూర్ణమైన చరిత్ర తయారుచేయగల వ్యక్తులు పూనుకొని, రిపోర్టు పంపకపోతే, అది తర్వాత కూడదీసి కోలేనిలోటుగా పొరపాటుగా తయారవుతుంది. విపరీతమైన అష్టకష్టాలకులోనై, ధనఘాతాలు భరిస్తూ, ఆత్మార్పణమైపోయిన అనేకమంది విశుద్ధ చరిత్రాలు, కాలగర్భంలో మరుగుపడిపోతాయి. అది దిద్దుకోలేని అపరాధం అవుతుంది. ఇది లాంఛన మాత్రంగా గాక క్రమపడినదు ముక్కటుకొని దీక్షతో సాధించవలసిన మహాకార్యం. ఇందులో సమర్థులైన స్త్రీలే పూనుకోవడం, సర్వశ్రేష్ఠము. పని, వ్రాతి అంతా చక్కగాచేయగల స్త్రీలే నిర్వహించేటట్లు, కాంగ్రెసుసంఘాలు, అభిమానులు తోడ్పడితే ఎంతైనా బాగుంటుంది. అన్నిటికి స్త్రీలే సమర్థించగల అవకాశము కలుగనిచోట పురుషులు పూనుకొన్నా ఆలోపం రానీయకుండా చక్కగా నూడాలి. ఒకమాత్రంగా కాదు. కాంగ్రెసుచరిత్రను, సత్యాగ్రహ అధ్యాయాన్ని, అమోఘంగా నడిపించి, చిరయశస్కులు కావడానికి మూలమైన ప్రతి స్త్రీవద్దకు పల్లెపల్లెలకు, మూలమూలకు పోయి, అదృశ్యంగా ఒరిగి ఉన్న అరత్నాలను వెలువరించి ఆ జీవజ్యోతులను, భారతచరిత్రలోని బంగారు పుటల్లో అలంకరించాలి. అవి వ్యయప్రయాసలకు కొంతికారణమైనా, తప్పనిసరి అయినపని. ఇది రాష్ట్రకాంగ్రెసు సంఘంవారు, తద్వారా జిల్లాసంఘాలవారు శ్రద్ధవహించి సంతృప్తికరంగా నెరవేర్చవలసిందని మరిమరి కోరుతున్నాము. ఎక్కువతక్కువలు సవరించుకున్నా, చరిత్రలు స్వయంగా వారివల్ల పూర్తిగాతీసికోవాలి ఇది ఉత్తరోత్తర చరిత్ర అవుతుంది కనుక సోదర సోదరీమణులు నిశితమైనశ్రద్ధతో నిర్దుష్టంగాను, సమగ్రంగాను ఈ ప్రణాళిక తయారుచేయ గోరుతున్నాము. పొరపాటులకు తావిస్తే, అమోఘమైన సేవాత్యాగాల్లో అమరమైన వీరగాథలు అన్యాయంగా అదృశ్యపాటవి అదిక్షంతవ్యము కాదు.

మహాత్మాజీ ఆజ్ఞ, కాంగ్రెసు సందేశం, సత్యాగ్రహము ప్రకటించ లేదుగదా! అనుకోకుండా అంతకుమించిన బ్రహ్మాండమైన కార్యభారం శిరసా వహించవలసిన ఈ సమయంలో భూతభవిష్యత్తులుఉభయం దృష్టిలోపెట్టిన్పకొని వర్తమానంలో కర్తవ్యపరాయణులు కొగలంగులకు మరల మరల కోరుచున్నాము. కాంగ్రెసు స్వర్ణోత్సవానికి జిల్లాలవారిగా వెలువడిన కాంగ్రెసు చరిత్ర సంపూర్ణంగా లేక చాల అసంతృప్తిగా ఉన్నది. అట్టిలోపానికి ఈమారు తావుండదని ఆశిస్తున్నాము.

ఇట్లు,

పొణకా కనకమ్మ,

ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ.

ఏలూరు మ్యునిసిపలు కౌన్సిలు

చైర్మెను ఎన్నిక వాయిదా వేయబడుట

ఏలూరు, జూను 21:—

ఇదివరలో ఏలూరు పురపాలక సంఘాధ్యక్షులుగా నున్న కీ. శే. శ్రీ డా॥ హ. వ. జోగయ్యశర్మగారస్థానే త్రాత్తచైర్మెను ఎన్నుకొనుటకొరకు నిటి యుదయము సంఘం ప్రత్యేక సమావేశ మొకటి వైసు చైర్మెనుగారయిన శ్రీ బోసు అప్పలస్వామిగారి అధ్యక్షతను జరిగియుండెను.

వైసు చైర్మెనుగారు చైర్మెనుపదవికి అభ్యర్థులను సూచింపవలసినదని కోరగా, కాంగ్రెసు పార్టీ కార్యదర్శి శ్రీ మంచాపల్లి నరసింహారావుగారు ఈ కౌన్సిలు జీవితము ఇంకనూ 3 నెలలు మాత్రమే యున్నదనియు, ప్రస్తుతము కొన్ని మాసముల నుండి కౌన్సిలులో గల్గిన రెండు బలమగు పార్టీలు సామరస్యముతో వ్యవహరించుచున్నారనియూ, ఇట్టి స్థితిలో త్రాత్త చైర్మెను ఎన్నిక వారి మధ్య అభిప్రాయ భేదములను తీవ్రము గావింప వచ్చుననియూ, అందువలన చైర్మెను ఎన్నిక వాయిదా వేయుట తమ అభిప్రాయమని, ఆ ప్రకారము తీర్మాన ముపపాదించిరి. అది బలపర్చబడెను.

దానిపై ప్రతిపక్షనాయకుడు శ్రీ దామరాజు వెంకట్రావుగారు, నరసింహారావుగారు ప్రతికూల పక్షమువారి కొరకు చైర్మెను ఎన్నిక ఎంత మాత్రము నిలుప నక్కరలేదనియూ, కాంగ్రెసు పార్టీవారు తా మొకనిర్ణయమునకు రాలేక నిలుపదలచుచో, అది వారి యిష్టమనియు నుడివిరి. వారును నరసింహారావుగారి యుపపాదన బలపర్చిరి.

తీర్మాన మేకగ్రీవముగా అంగీకరింపబడెను.

* * *

శ్రీ ప్రకాశం పంతులుగారి రాక

ఏలూరు, జూను 22 :—

ఏలూరు పురపాలకసంఘము కు కాంగ్రెసు తరఫున చైర్మెను అభ్యర్థిని నిర్ణయించుటకును, ప. గో. జిల్లాబోర్డు కాంగ్రెసు పార్టీ సభ్యులు కొందరు పంపిన పిటీషనుల విచారించుటకు అం. రా. కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ టంగుటూరు ప్రకాశంపంతులుగారు నిన్న యిచటికి వచ్చియుండిరి. పురపాలక సంఘసభ్యులతో చాలతడవు శ్రీ పంతులుగారు సంభాషించిరి గాని నేడు కౌన్సిలులో జరిగిన పర్యవసానమును బట్టి, ప్రస్తుతము చైర్మెను ఎన్నిక నిలుపు చేయవలయునని నిర్ణయింపబడినట్లు కన్పడుచున్నది. (స్వ వి)

గవర్నరు - ఖాన్ సాహెబు సంభాషణ

కేవలము వ్యక్తిపరమైనది

పెషావరు, జూన్ 22:—

సరిహద్దురాష్ట్ర గవర్నరుతో డాక్టరు ఖాన్ సాహెబుగారు ప్రసంగించియుండిరని నిన్న ప్రకటింపబడి యుండెను. ఇట్టి సంభాషణలకు ప్రాముఖ్య మేమియు లేదనియు కేవలము వ్యక్తిపరమైన వనియు అసోసియేటెడ్ ప్రెసువారికి తెలియుచున్నది. నేడు జిల్లా యుద్ధ కమిటీలో సభ్యుడుగా తా నుండుటకు గవర్నరు వచ్చెను. పెషావరులో అధికారరీత్యా గవర్నరు జరుపు కార్య మిది యొక్కటియే. (అ. ప్రె.)

కాంగ్రెసు సంబంధము గాంధివదలుకోలేదు

కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 23:—

కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాం ఆజాదుగారు కాంగ్రెసు సంఘ సభ్యులగు ఆసఫ్ అలీగారితో కలసి నిటివినము వార్తానుండి డిల్లీకి తిరిగివచ్చిరి.

యునైటెడ్ ప్రెస్ ప్రతినిధి కాంగ్రెసు అధ్యక్షుని సందర్శింప వారిట్లు చెప్పిరి:- "కాంగ్రెసు కార్యసంఘమువారు తీర్మానమునుబట్టి కాంగ్రెసు సంబంధమును గాంధిమహాత్ముడువదలుకొనెదరని తలంపగూడదు. అవసర మేర్పడినప్పుడెల్ల గాంధిమహాత్ముడు కాంగ్రెసుకు సలహా ఇచ్చెదరు. అవసర మేర్పడినప్పుడు భారత స్వాతంత్ర్య సంగ్రామమునకు నాయకత్వము వహించెదరు."

స్థానిక కాంగ్రెసు నాయకులతో ఏర్పడిన విభేదములను సర్దుటకై నేటి దినము అజదుగారు స్థానిక నాయకులతో సంప్రదించెదరు. అజదుగారు రేపు సైనిటాలకు వెళ్లెదరు.

అలెగ్జాండ్రియాపై శత్రు విమానములు

బాంబులవల్ల కలిగిన నష్టము అత్యల్పమైనది

కెన్యాప్రాంత్యమున బ్రిటిషు సేనల విజయము

కెయిరో, జూన్ 22:—

నేటిదినము ఇటలీ విమానములు వాలుసు పర్యాయములు అలెగ్జాండ్రియాపై వైమానిక దాడులు జరిపినవి. బ్రిటను యుద్ధ నావలపై బాంబులను వేయుటకు వైమానికులు ప్రయత్నించిరి గాని బాంబు లన్నియు గురి తప్పి సముద్రములో పడినవి. బ్రిటిషు యుద్ధనావల కెట్టి నష్టము కలుగలేదు.

కొన్ని బాంబులు అలెగ్జాండ్రియా నగరముపై వేయబడెను. సైనికులు తుపాకులను ప్రేల్చి విమానములను తరిమివైచిరి. నగరవాసులు ఎట్టి భీతత్వము ప్రకటింపలేదు. ఈబిట్టుకు ముసులోనియొసగిన వాగ్దానమునకువిరుద్ధముగ అలెగ్జాండ్రియాపైఇటలీవైమానికులు దాడిజరిపినందులకు ప్రజలు ఆగ్రహమును ప్రకటించుచున్నారు. మొత్తముమీద 30 బాంబులు వేయబడినవనియు, ఒకరు మరణించిరనియు 24 మందికి గాయములు తగిలినవనియు అందులో ఒకనిస్థితి అపాయకరముగ నున్నదనియు తెలియుచున్నది.

శత్రు వైమానికులదాడులు

కెయిరో, జూన్ 22 —

శత్రువిమానములు అబుకీరు నగరముపై దాడి చేయలి 9 బాంబులు వేసినవనియు, ఒక ఇల్లు ధ్వంసమైనదనియు వార్తవచ్చినది.

రడాల్పుసరసుకు దక్షిణమునున్న మార్సబిట్‌నగరముపై 8 ఇటలీ విమానములు దాడిచేయలి బాంబువేసినవనియు ఇరువురుకుమాత్రము గాయములు తగిలినవనియు వార్తవచ్చినది శుక్రవారము ఉదయము శత్రువిమానములు గలిస్సాగ్రామముపై బాంబులువేసినదిగాని ఎట్టినష్టము కలుగలేదు.

కెయిరోలో వైమానికదాడి హెచ్చరిక

కెయిరో, జూను 22:—

నేటిదినము ఉదయము కెయిరోలో వైమానికదాడి హెచ్చరిక గావింపబడెను. యుద్ధము ప్రారంభమైనప్పిమ్మట ఇట్టి హెచ్చరిక నూపింపబడుటకు ఇదియే మొదటి పర్యాయము. ఆకాశమార్గమున విమానములు కనుపడగనే సైనికులు తుపాకులను ప్రేల్చి మొదలిరి. ఇవి శత్రువిమానములు కావనియు, బ్రిటిషు విమానములనియు తెలియవచ్చుటచే తుపాకులను ప్రేల్చుట ఆపివేయబడెను. తుపాకి గుండు ప్రేలుటవల్ల నలుగురికి గాయములు తగిలినవి.

కెన్యా సరిహద్దులవద్ద పోరాటము

కెయిరో, జూను 22:—

బ్రిటిషు సైనికాధికారులు ఈక్రింది ప్రకటన గావించుచున్నారు :—

కెన్యా సరిహద్దులవద్ద నున్న ఒక ఇటలీ సైనిక కేంద్రమును బ్రిటిష్ సైనికులు ఎదిరించిరి. కేంద్రమునం దున్న ఇటలీసైనికులను తరుమగొట్టి ఆచ్చట నున్న భవనములను ఆయుధసామగ్రిని మందుసుండును ధ్వంసపరుప బ్రిటిషు సైనికులు పూనుకొనిరి. ఈలోపు సమరికొంతమంది ఇటలీ సైనికులువచ్చి బ్రిటిషుసైనికుల నెదిరించిరి. కొంతమంది సైనికులుశత్రువులతో పోరాడుచుండ మిగతా సైనికులు ఆయుధసామగ్రిని పూర్తిగ ధ్వంసమొనర్చిరి. బ్రిటిషు సైనికులలో నలుగురు మరణించిరి. శత్రుసైనికులు కొంతమంది మరణించిరో తెలియుటలేదు.

బ్రిటిషుసైనికులు ప్రకటించుచున్న సాహసము వల్ల ఇటలీ సైనికులు నిర్వీర్యులగుచున్నారు. ఇటలీసేనలలోని ఆఫ్రికాజాతి సైనికులు అల్పసంఖ్యాకులను బ్రిటిషు సైనికులను చూడగానే తుపాకులను పారవైచి, కొండలకు గట్టలకు పారిపోవుచున్నారు.

కాంగ్రెసునుండి మహాత్ముని విడబాటు

కాంగ్రెస్‌వాదులలో మిత్రభావములు

అలహాబాదు, జూను 22:—

కాంగ్రెస్‌నుండి మహాత్ముడు విడిపోవునని యిచ్చటి కాంగ్రెసువారు ఎన్నడును తలపకపోవుటచే ఆయన విడిపోయెననువార్త కాంగ్రెసువారులకు ఆశ్చర్యము కలిగించినది. కాంగ్రెస్ నాయకత్వమునందును, కార్యనిర్వహణలయందును కొన్నిమార్పులు వచ్చునని కొందరు తలచుచున్నారు. మరికొందరు ఆయనపై గల భక్తిని తొలగించుటయే మేలని తలచుచున్నారు. ఎందువల్లనగా, దేశపరిస్థితులును, అంతర్జాతీయ పరిస్థితులును చాల విషమముగా నుండుటచే ఆయన పెట్టిన షరతులను ప్రజలు అవలంబించుట దుర్ఘట మవును. ఆయనషరతులను ప్రజలు అమలుచేయజాలనప్పుడు ఆయననుండి బాధ్యతను తొలగించుట సమంజసమేయని వారు తలచుచున్నారు. (యు. ప్రె.)

అ. భా. కాం. కమిటీవారి స్త్రీలశాఖ

సత్యాగ్రహశిబిరము ప్రారంభించు సంకల్పము

పాట్నా, జూను 22:—

స్త్రీలకు సత్యాగ్రహశిబిరము ప్రారంభించుటయు, ప్రతిరాష్ట్రములను చాలామంది స్త్రీ సత్యాగ్రహులను చేర్చుటయు అ. భా. కాం. కమిటీవారి స్త్రీల డిపార్టుమెంటువారి సంకల్పము లని తెలియుచున్నది.

బీహారులో ఈ పనులు చేయుటకు ఒక రిద్దరు స్త్రీలను పంపవలెనని ఈ శాఖ కార్యదర్శిని శ్రీమతి కృపాలినీ సతి కోరియున్నది. జూలయి మొదటి వారములో గయలో జరుగనున్న బీహారు కాంగ్రెసు కమిటీలో ఈ విషయము విచారింపబడును. (అ. ప్రె.)

బాపట్ల ఆలయం తగాదా

కమీషనరుగారు పరిష్కరించుట

బాపట్ల, జూను 22:—

మద్రాసు హిందూదేవాలయబోర్డు కమీషనర్ శ్రీ పి. కామేశ్వరరావుగారు, బాపట్ల శ్రీ భావనారాయణస్వామివారి ఆలయములోని అర్చకులకు ధర్మకర్తలకు మధ్య జరుగుచున్న తగాదాలను మాన్పుటకు గాను, గురువారము నాడు బాపట్లకు విచ్చేసి, అర్చకులయొక్క, ధర్మకర్తలయొక్క వాదప్రతివాదములను విని, అనాదిగా వచ్చుచున్న ఆగమమును మార్చుట తగదు. వైఖానసఆగమమును పునఃప్రతిష్ఠాపన చేయవలసినదిగా ఉత్తర్వులను జేసిరి సస్పెండ్‌కాబడియున్న అర్చకులను దేవాలయసేవయందు ప్రవేశింపవలసినదిగాను కూడ ఉత్తర్వులను చేసిరి. అర్చకులకుగలకష్టములను రెండుసెలలలో విచారించి, తగినరీతిని సహాయచేసెదమని చెప్పినట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

వైస్రాయిగారి పెద్దకొడుకు

జర్మనులకు ఖైదీగా చిక్కెనా?

సిమ్లా, జూన్ 22:—

యుద్ధములో పాల్గొనిన వైస్రాయిగారి అగ్రపుత్రుడు హోపుటౌన్ ప్రభువుగారి జాడ తెలియుటలేదనియు జర్మనులకు ఖైదీయై యుండవచ్చునని వైస్రాయిగారికి సమాచారము వచ్చెనుగాని అధికారరీత్యా వివరము లేమియు తెలియరాలేదు.

టెహరాను జాతీయ గ్రంథాలయము

టెహరాను, జూన్ 22:—

టెహరానులో జాతీయ గ్రంథాలయము పఠన మందిరము స్థాపింపబడినది. పాశ్చాత్య దేశములలో ఆధునిక పద్ధతుల ననుసరించి నిర్మింపబడుచున్న గ్రంథాలయ భవనములవలనే ఈ భవనము నిర్మింపబడినది. గ్రంథాలయమున 31576 గ్రంథములున్నవి. పఠనమందిరమునకు బాదాపు 100 పత్రికలు వచ్చుచున్నవి.

దేశరక్షణచట్టముక్రింద అరెస్టు

నాగపూరు, జూన్ 22:—

దేశరక్షణ చట్టముక్రింద చేలేములు అను కార్మికుని అరెస్టు చేసిరి.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press' 6 & 7, Thambu Chetty St., Madras.